ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily  తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 22-01- 2026 | సంపుటి: 16, సంచిక: 289, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## రూ.1000 కోట్లతో లైఫ్ సైన్సెస్
# ఇన్నోవేషన్ ఫండ్

**తెలంగాణ నెక్స్ట్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీని ఆవిష్కరించిన సీఎం**



హైదరాబాద్, జనవరి 21: తెలంగాణను 'లైఫ్ సైన్సెస్‌కు అడ్డాగా మార్చేలా కృషి చేస్తోంది. అత్యంత అధునాతమైన సదుపాయాలు, మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు, ప్రపంచ స్థాయి సంస్థల భాగస్వామ్యంతో తెలంగాణలో లైఫ్ సైన్సెస్ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇందుకోసం "తెలంగాణ నెక్స్ట్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-2030"ని రూపొందించింది. దీనిని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆ పాలసీలో లైఫ్ సైన్సెస్ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఎంచుకున్న మార్గాలు, ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించేందుకు తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలను ప్రభుత్వం వివరించింది. దాని ప్రకారం.. 2030 నాటికి దాదాపు రూ. 2లక్షల కోట్ల (25 బిలియన్ డాలర్లు)

తరువాయి 2వ పేజీలో...



బీఆర్ఎస్ హయాంలో
సింగరేణిలో అవకతవకలపై

# విచారణ జరగాలి


**- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్**

హైదరాబాద్, జనవరి 21 (ప్రజాకలం ప్రతినిధి) : సింగరేణికి సంబంధించి బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవకతవకలపై విచారణ జరగాల్సిన అవసరం ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. గాంధీభవన్‌లో బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. సింగరేణి టెండర్లకు సంబంధించి ఆరోపణలు చేయడం కాదు.. దమ్ముంటే నిజానిజాలపై చర్చకు రావాలన్నారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఈ వ్యవహారంపై విచారణకు ఆదేశించుకోవచ్చని కిషన్‌రెడ్డికి సూచించారు.

తరువాయి 2వ పేజీలో...

## గణతంత్ర వేడుకలే లక్ష్యంగా
# 26-26 ఉగ్రదాడులు?

- పాక్‌కు చెందిన జైషే మహ్మద్ ప్రణాళిక!..
- కేంద్ర నిఘా వర్గాల హెచ్చరిక
- ఢిల్లీ, కశ్మీర్, పంజాబ్ సహా కీలక ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసిన అధికారులు
- రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం



న్యూఢిల్లీ, జనవరి 21: గణతంత్ర వేడుకలే లక్ష్యంగా పాక్ ఉగ్రవాదులు దాడులకు కుట్ర పన్నారా? అంటే నిఘా వర్గాలు అవుననే అంటున్నాయి. పాక్‌కు చెందిన ఉగ్రసంస్థ జైషే మహ్మద్ భారత్‌లో ఉగ్రదాడులకు ప్రణాళిక వేసినట్లు వెల్లడించాయి. ఈ నెల 26న జరగనున్న గణతంత్ర దినోత్సవాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు హెచ్చరించాయి. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ జైషే ఉగ్రవాదులకు సహకరిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఢిల్లీ సహా దేశంలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 26న పెద్దఎత్తున దాడులకు పాల్పడేందుకు '26-26' అనే కోడ్ నేమ్‌ను పెట్టుకున్నట్లు తెలిపాయి. గణతంత్ర వేడుకలకు అంతరాయం కలిగించాలనే ఉద్దేశంతో దాడులకు దిగవచ్చని తెలిపాయి. నిఘా వర్గాల సమాచారంతో అప్రమత్తమైన అధికారులు సరిహద్దులు సహా జమ్మూకశ్మీర్, ఢిల్లీ, పంజాబ్ వంటి కీలక ప్రాంతాల్లో భద్రతా చర్యలను ముమ్మరం చేశారు. పలువురు అనుమానితుల ఫొటోలతో ఢిల్లీ పోలీసులు వాంటెడ్ నోటీసులు జారీ చేశారు. వారిని ఎక్కడైనా గుర్తిస్తే సమాచారం ఇవ్వాల్సిందిగా ప్రజల్ని కోరారు. సోషల్ మీడియాలో ఉగ్రవాద భావజాలాన్ని ప్రచారం చేస్తున్న కొందరు యువకులను

తరువాయి 2వ పేజీలో...

# సింగరేణి భూముల దురాక్రమణ

- సింగరేణితో బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి
- మంత్రుల మధ్య వాటాలతోనే వివాదాలు బయటికి
- కేంద్రానికి అప్పగిస్తే సింగరేణిని లాభాల బాటలో నడిపిస్తాం
- మీడియాతో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ, జనవరి 21 : నైనీ కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో సింగరేణి యాజమాన్యం విధించిన 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధనను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తప్పుబట్టారు. టెండర్ దాఖలు చేసిన కంపెనీ 'సైట్ విజిట్' చేసినట్లు సంస్థ నుంచి సర్టిఫికెట్' పొందాలన్న నిబంధన విధించాల్సిన అవసరం లేదన్నారు. ఈ నిబంధనను సింగరేణి యాజమాన్యం.. రాష్ట్ర ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే చేర్చిందని ఆరోపించారు. దేశంలో అనేక చోట్ల సైట్ విజిట్ చేయాలనే నిబంధన ఉందన్నారు. సైట్ విజిట్ చేస్తే సదరు కాంట్రాక్టర్‌కు ఖనిజ నిల్వలపై, అక్కడి భౌగోళిక స్థితిపై స్పష్టమైన అవగాహన వస్తుందనే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఆ నిబంధనను పెట్టినట్లు చెప్పారు. ఇక సైట్ విజిట్‌పై సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తే సరిపోతుందన్నారు. కానీ, సింగరేణి, రాష్ట్ర ప్రభుత్వం కలిసి సైట్ విజిట్ సర్టిఫికెట్ పొందడాన్ని తప్పనిసరి చేసి.. అవినీతికి బాటలు వేశాయని ధ్వజమెత్తారు. నైనీ కోల్ బ్లాక్ టెండర్ల ప్రక్రియకు సంబంధించి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. సీబీఐ దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుందన్నారు.

తరువాయి 2వ పేజీలో...

# ఈ ఎన్నికల్లో మేం పోటీ చేయం


**బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళల్లో ఎవరైనా సంప్రదిస్తే మద్దతిస్తాం**
**సికింద్రాబాద్ జిల్లా కోసం కేటీఆర్ ఉద్యమిస్తామనడం విచిత్రం: కవిత**



హైదరాబాద్, జనవరి 21 : రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఫోన్ ట్యాపింగ్ విచారణ అంతా ఒక పెద్ద డ్రామా అని, గుంపు మేస్త్రీ, గుంట నక్క కలిసి ప్రజలను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఈ విచారణ వల్ల తనలాంటి బాధితులకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదన్నారు. బుధవారం బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో తెలంగాణ ఉద్యమనేత, మాజీ మంత్రి ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్




## ఫాస్ట్‌ట్రాక్ విధానంలో
# ప్రాజెక్టుల పనులు


**నిధులిచ్చేందుకు సీఎం హామీ.. రూల్స్ ఉల్లంఘిస్తే ఊరుకోం**
**సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షలో మంత్రి ఉత్తమ్ ఆదేశం**



హైదరాబాద్, జనవరి 21 (ప్రజాకలం ప్రతినిధి) : నిర్మాణంలో ఉన్న కొత్త సాగునీటి ప్రాజెక్టుల పనులను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో వేగిరం చేయాలని అధికారులను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ప్రధాన ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. ప్రాజెక్టుల నిర్మాణంలో అధికారులు పారదర్శకంగా, జవాబుదారీతనంతో వ్యవహరించాలని, ఎలాంటి విమర్శలకు తావు ఇవ్వకుండా పనిచేయాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే అధికారులను ఉపేక్షించబోమని హెచ్చరించారు. సాగునీటి ప్రాజెక్టుల పనులపై బుధవారం సచివాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టులకు సత్వరంగా పర్యావరణ అనుమతులు సాధించడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ నిర్మాణం ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తూ పనుల నిర్వహణ, పర్యవేక్షణకు నీటిపారుదల శాఖలో ప్రత్యేక విభాగం(డివిజన్) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు ఇతర ప్రాధాన్యత ప్రాజెక్టుల పురోగతిపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఆయా పనుల్లో వేగం పెంచాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులకు సంబంధించిన డిజైన్లను నెల రోజుల్లోగా సిద్ధం చేయాలని ఆదేశించారు.

## ఇక్కడ కేసులు.. దావోస్‌లో
# గ్రీన్ కో సంస్థతో చర్చలా?

**- కేసులు ఎత్తేస్తాం.. బ్యాగులు ఇమ్మని అంటున్నారా? : కేటీఆర్**



హైదరాబాద్, జనవరి 21 (ప్రజాకలం ప్రతినిధి) : ఫార్ములా ఈ-కార్ రేస్ కేస్ అంటూ ఓ లొట్టపీసు కేసుపెట్టి సీఎం రేవంత్ రెడ్డి గొప్పగా ప్రచారం చేసుకున్నారని, ఇప్పుడేమో ఈ కేసులో దోషులుగా చెబుతున్న గ్రీన్ కో సంస్థతో దావోస్‌లో ఆయన భేటీ అయ్యారని.. దీని వెనుక ఉద్దేశం ఏమిటి?అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో పెట్టిన కేసులు ఎత్తేస్తాం.. బ్యాగులు ఇమ్మని వారిని రేవంత్ అడుగుతున్నారా? అని ఎద్దేవా చేశారు. బుధవారం బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియాతో ఆయన చిట్‌చాట్‌గా మాట్లాడారు. తాను మొదటి నుంచి చెబుతున్నట్లే రేవంత్ రెడ్డిలో రామ్, రెమో ఉన్నారన్న దానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు. మునిసిపల్ ఎన్నికల కోసం తమపార్టీ రంగం సిద్ధం చేసుకుంటోందన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రచారం, నిర్వహణ బాధ్యతలను స్థానిక నాయకులకే అప్పగిస్తున్నామన్నారు. పార్టీ అధినేత కేసీఆర్‌గానీ, తానుగానీ.. మునిసిపాలిటీలకు వెళ్లి ప్రచారం చేయాల్సిన అవసరం రాదన్నారు. కాగా సింగరేణి టెండర్ల అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐ విచారణ కోరితేనే కేంద్రం పరిశీలిస్తుందని కిషన్‌రెడ్డి చెప్పడం దుర్మార్గమన్నారు. అక్రమ పద్ధతిలో తన బావమరిదికి టెండర్లు కట్టబెట్టిన ముఖ్యమంత్రి తానే సీబీఐ దర్యాప్తుకు సిఫారసు చేయాలని ఆశించడం మూర్ఖత్వమన్నారు.



## గ్రామాల అభివృద్ధిలో
# సర్పంచ్‌ల పాత్ర కీలకం

**సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి**
**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

జగిత్యాల, జనవరి 21 : గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై సర్పంచ్‌లు దృష్టి సారించాలని ఆమె సూచించారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో సర్పంచ్‌ల శిక్షణ శిబిరాన్ని బుధవారం మంత్రి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైనసర్పంచ్‌లకు శిక్షణ ఇస్తున్నామన్నారు. సర్పంచ్‌లు ప్రభుత్వ నిధులను సద్వినియోగం

తరువాయి 2వ పేజీలో...

## రూ.1000 కోట్లతో లైఫ్ సైన్సెస్
# ఇన్నోవేషన్ ఫండ్

మొదటి పేజీ తరువాయి...

పెట్టుబడులను ఆకర్షించడం, అలాగే ఈ రంగంలోనే సుమారు 5 లక్షల ఉద్యోగాల కల్పనను లక్ష్యంగా పెట్టుకుంది. లైఫ్ సైన్సెస్ రంగంలో ఇన్నోవేషన్ ఫండ్, నైపుణ్యాభివృద్ధి, వ్యాక్సిన్ క్యాపిటల్ ఆఫ్ ది వరల్డ్, లైఫ్ సైన్సెస్ గ్రిడ్, మెడికల్ డివైజ్ పార్క్, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా పలు అంశాలతో పాలసీని రూపొందించింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో లైఫ్ సైన్సెస్ రంగం వాటాను మరింత పెంచేలా ప్రత్యేక ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసింది. ప్రస్తుతం రూ.73వేల కోట్లుగా ఉన్న పెట్టుబడులను వచ్చే ఐదేళ్లలో రూ.2లక్షల కోట్లకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు అవసరమైన భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన స్టాంప్ డ్యూటీని 100 శాతం రాయితీగా ఇవ్వనున్నారు. మరోవైపు పారిశ్రామిక అవసరాలకు వినియోగించుకున్న విద్యుత్‌కు చెల్లించిన మొత్తంలో(మొదటి 5 ఏళ్ల కాలానికి)యూనిట్‌కు ఒకటి నుంచి రెండు రూపాయల వరకు రీయంబర్స్‌మెంట్ చేయనున్నట్టు పాలసీలో పొందుపర్చారు.

**మూలధన పెట్టుబడిపై రాయితీలు..**

కంపెనీలకు మూలధన పెట్టుబడి పై వివిధ స్లాబుల్లో రాయితీలను ఇవ్వనున్నారు. అలాగే కంపెనీలు ఉత్పత్తిని ప్రారంభించి, వ్యాపారం మొదలయ్యాక కంపెనీలు పెట్టిన మూలధన పెట్టుబడి తిరిగి వచ్చే వరకు లేదా మొదటి 5-7 ఏళ్ల వరకు రాష్ట్ర వస్తు-సేవల పన్నును ప్రభుత్వం తిరిగి చెల్లించాలని నిర్ణయించింది. ఉద్యోగ భద్రత కింద ఉద్యోగులకు కంపెనీ చెల్లించే ఈపీఎఫ్‌లోనూ ప్రభుత్వం కొంత సాయం అందించనుంది. ఇక డేటా ఆధారిత ఆరోగ్య సేవలు, గోప్యతా ప్రమాణాలు, డిజిటల్ హెల్త్ రికార్డులు, స్టార్టప్‌లు, ఇతరత్రా పరిశోధనల కోసం రూ.100 కోట్ల ప్రారంభ నిధి ప్రారంభం, దీనిని భవిష్యత్‌లో రూ.1000 కోట్ల వరకు విస్తరించేలా ప్రత్యేక లైఫ్ సైన్సెస్ ఇన్నోవేషన్? ఫండ్? ఏర్పాటుచేయనున్నారు. అలాగే భవిష్యత్ మానవ వనరుల తయారీ కోసం 'తెలంగాణ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్‌ను కూడా ఏర్పాటుచేయనున్నారు. లైఫ్ సైన్సెస్ పార్కుల్లో 24 గంటలపాటు కార్యకలాపాలకు అనుమతిని ఇవ్వనున్నారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూమిని రాయితీ ధర కింద అందించనుంది. మౌలిక సౌకర్యాలను కల్పించనుంది. భారత్ ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఫార్మాసిటీని ఏర్పాటుచేయనున్నట్టు పాలసీలో పేర్కొన్నారు. మొత్తంగా 2030 నాటికి తెలంగాణను ప్రపంచంలోనే టాప్ ఐదు లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా నిలిపడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పాలసీని రూపొందించింది.

# సింగరేణి భూముల దురాక్రమణ

మొదటి పేజీ తరువాయి...

ఈ మేరకు కిషన్‌రెడ్డి బుధవారం ఢిల్లీలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. పదేళ్లపాటు కేసీఆర్ సర్కారు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతి, అక్రమాలకు సింగరేణిని బంగారు బాతుగా వాడుకున్నాయని ఆరోపించారు. ఆ సంస్థను ఎన్నిరకాలుగా విధ్వంసం చేయవచ్చో అన్ని రకాలుగా బీఆర్ఎస్ ప్రయత్నించిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని అనుసరిస్తోందని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి రూ.32 వేల కోట్ల బకాయిలు పెట్టిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ బకాయిలు రూ.47 వేల కోట్లకు పెరిగాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని లాభాల బాటలో నడిపేందుకు తమకు అప్పగిస్తే ఆ బాధ్యతలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

**పదేళ్లు ఆ కుటుంబం మాటే చెల్లుబాటు**

సింగరేణిలో పదేళ్లపాటు కల్వకుంట్ల ఫ్యామిలీ మాటే చెల్లుబాటయిందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. టెండర్ల దగ్గర్నుంచి.. చిన్న చిన్న కాంట్రాక్టుల వరకు ప్రతిచోటా కేసీఆర్ కుటుంబం ఆడింది ఆట.. అన్నట్లుగా సాగిందన్నారు. రాజకీయ జోక్యంతో సింగరేణిని సమస్యల్లోకి నెట్టేశారని విమర్శించారు. వాజపేయి ప్రధానిగా ఉన్న సమయంలో రూ.684 కోట్ల అప్పుపై మారటోరియం విధించి సింగరేణిని కాపాడారని, తద్వారా ఆ సంస్థ లాభాల బాటలో నడిచిందని తెలిపారు. కానీ, 2014 తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని రాజకీయ ప్రయోగశాలగా మార్చడంతో అది అవినీతి అక్రమాలకు కేంద్రంగా మారిపోయిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో సాగుతోందని విమర్శించారు. సింగరేణి సంస్థకు నైనీ కోల్ బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం 2015లో కేటాయించిందని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దీనికి టెండర్లను ఆహ్వానించి చివరి నిమిషంలో వెనక్కి తగ్గారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే చేసిందని పేర్కొన్నారు. తాను బొగ్గు గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత.. నైనీ కోల్ బ్లాక్‌కు సంబంధించిన అన్ని అనుమతులు వచ్చేలా చొరవ తీసుకున్నానని తెలిపారు. తన ప్రయత్నాల వల్ల 643 హెక్టార్ల అటవీ భూమిని సింగరేణికి అప్పగించేందుకు ఒడిశా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. తుది అనుమతులు వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకమైన పద్ధతిలో పనులు చేపట్టాల్సింది పోయి ఆలస్యం చేసిందని విమర్శించారు. సింగరేణిలో కేంద్రానికి 49 శాతం వాటా ఉన్నా ఎటువంటి అధికారం ఉండదని తెలిపారు.

**కేసీఆర్? హయాంలో కొందరికే లాభం..**

కేసీఆర్ పాలనలో కొన్ని సంస్థలకు, కొందరు వ్యక్తులకు లాభం చేకూర్చేలా వ్యవహరించిన మాట వాస్తవం కాదా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తాడిచర్ల కోల్ బ్లాక్‌ను జెన్‌కోకు కేటాయించామని, దానిని మైనింగ్ చేసేందుకు సింగరేణి ముందుకొస్తే వారితో 'మేం పని చేయలేం' అని లేఖ రాయించుకుని ప్రైవేటు కంపెనీకి 25 ఏళ్లపాటు టెండర్ కట్టబెట్టలేదా అని నిలదీశారు. సింగరేణి లాగా దేశంలో ఏ కోల్ మైనింగ్ కంపెనీ కూడా ఇబ్బందులు ఎదుర్కొనడం లేదన్నారు. బ్యాంకుల నుంచి డబ్బులు తెచ్చి జీతాలిచ్చే పరిస్థితి నెలకొందని తెలిపారు. సింగరేణిలో జీ11 గ్రేడ్ బొగ్గు అమ్మకం ధర టన్నుకు రూ.4,088 కాగా, కోల్ ఇండియాలో.. ఇదే గ్రేడ్ బొగ్గు ధర టన్నుకు రూ.1,605 అని, దాదాపు రెండున్నర రెట్లు ఎక్కువ అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి మీద పడి దోచుకుంటున్నందునే.. సంస్థను నడిపేందుకు ధరలను పెంచడం తప్ప వారి వద్ద వేరే ప్రత్యామ్నాయం లేకుండా పోయిందని విమర్శించారు. సింగరేణిబొగ్గు క్వాలిటీ 58 శాతం కాగా, కోల్ ఇండియాలో బొగ్గు క్వాలిటీ 86 శాతమని తెలిపారు. దీంతో సింగరేణి అస్తిత్వానికే ప్రమాదం ఏర్పడటంతో నాణ్యత, ధర విషయంలో తప్పటడుగులు వేస్తోందని పేర్కొన్నారు.

**ఆక్రమణకు గురవుతున్న భూములు..**

అవినీతి, అక్రమాల కారణంగా సింగరేణి భవిష్యత్తు అంధకారంలో పడిపోయే పరిస్థితి నెలకొందని కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ హయాంలో సింగరేణి భూములు ఆక్రమణకు గురవుతున్నాయని ఆరోపించారు. అనేక పత్రికలు, చానళ్లలో సింగరేణి అక్రమాలపై చాలా కథనాలు వచ్చాయని, రాష్ట్రంలోని మంత్రుల మధ్య వాటాల పంపిణీతోనే ఈ వివాదాలు బయటకొచ్చాయని అన్నారు. వీటిపై బోర్డు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వ డైరెక్టర్లు లేవనెత్తిన అంశాలపైనా చర్చించడం లేదన్నారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను ఎలా చెల్లిస్తారు? వివిధ దశల్లో చెల్లిస్తారా? ఒకేసారి ఇస్తారా? అని ప్రశ్నించారు. సింగరేణి ఎమర్జెన్సీ బోర్డు మీటింగ్ పెట్టి ఈ అంశాలపే కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారులు చర్చించారని కిషన్‌రెడ్డి వెల్లడించారు. నైనీ కోల్ బ్లాక్ వ్యవహారం రాజకీయ పార్టీలకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయం మాత్రమే కాదని, సింగరేణి భవిష్యత్తుకు, దానిపై ఆధారపడిన కుటుంబాలకు సంబంధించిన విషయమని అన్నారు. సింగరేణి, నైనీ గనులపై తమ బొగ్గు శాఖ కార్యదర్శి విదేశీ పర్యటన పూర్తిచేసుకుని వచ్చిన తర్వాత.. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాస్తారని తెలిపారు.

## గణతంత్ర వేడుకలే లక్ష్యంగా
# 26-26 ఉగ్రదాడులు?

మొదటి పేజీ తరువాయి...

అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితులు సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తూ.. జమ్మూకశ్మీర్, పంజాబ్, ఢిల్లీ, హరియాణాలోని యువకులను ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు.

**తెలంగాణలోనూ హై అలర్ట్...** దేశవ్యాప్తంగా ఈ నెల 26న పేలుళ్లతో విధ్వంసం సృష్టించడానికి ఉగ్రవాదులు కుట్ర పన్నారన్న సమాచారంతో కేంద్ర నిఘా బృందాలు ఇప్పటి కే రాష్ట్రాలను అప్రమత్తం చేశాయి. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద ముఠాలు దేశవ్యాప్తంగా ఉన్న తమ స్లీపర్ సెల్స్‌ను క్రియాశీలం చేస్తున్నాయని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఉగ్రవాదుల తాజా టార్గెట్ ఢిల్లీ మాత్రమే కాదని, అహ్మదాబాద్, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, మైసూరు, హైదరాబాద్, తిరుపతి, కొచ్చి, చెన్నై లాంటి నగరాలనూ లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందని భావిస్తున్నాయి. స్లీపర్ సెల్స్ ఈ సారి భారీ స్థాయిలో ఆత్మాహుతి దాడులకు పాల్పడే అవకాశం ఉందని అనుమానిస్తున్నాయి. ఇక హైదరాబాద్‌తో పాటు ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో ఉగ్రవాదుల కదలికలు బయటపడిన నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా హై అలర్ట్‌ను ప్రకటించారు. విమానాశ్రయాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రజలు అత్యధికంగా సంచరించే మార్కెట్లు, మాల్స్‌ను ఉగ్రవాదులు టార్గెట్ చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఉగ్రవాద లింకులున్న అనుమానితులపై నిఘా పెట్టారు. తెలంగాణకు చెందిన కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం అధికారులు ఉగ్రవాద అనుమానితుల సమాచారాన్ని జిల్లా పోలీసులకు పంపించి అప్రమత్తం చేస్తున్నారు.

# ఈ ఎన్నికల్లో మేం పోటీ చేయం

మొదటి పేజీ తరువాయి...

అనంతరం కవిత మాట్లాడుతూ.. బీసీలకు గ్రామపంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ అన్యాయం చేసిందని, మునిసిపల్ ఎన్నికల్లో 42% రిజర్వేషన్లపై బీసీలు ప్రశ్నించకుండా ఉండేందుకు ఫోన్ ట్యాపింగ్ డ్రామా చేస్తున్నారని, గుంపుమేస్త్రీ, గుంటనక్క ఇద్దరూ కలిసే ఉన్నారన్నారు. ప్రజల దృష్టి మళ్లించడమే వీరి వ్యూహమని మండిపడ్డారు. జాగృతి ఇంకా పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా అవతరించలేదని, ఈ కారణంగా మునిసిపాలిటీ ఎన్నికల్లో పార్టీపరంగా పోటీ చేయడంలేదని చెప్పారు. అయితే.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, యువత, మహిళలు ఎవరైనా తమను సంప్రదిస్తే వారికి మద్దతునిస్తామన్నారు. తనతోపాటు జాగృతి నాయకులు వారికోసం ఎన్నికల ప్రచారం చేస్తారని వెల్లడించారు. సికింద్రాబాద్ జిల్లా కావాలని అడిగిన వారిని అధికారంలో ఉన్న పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ అణిచివేసిందని, ఇప్పుడు మాత్రం సికింద్రాబాద్ ప్రత్యేక జిల్లా ఏర్పాటు కోసం ఉద్యమిస్తామని కేటీఆర్ చెప్పడం విచిత్రంగా ఉందన్నారు. జిల్లాల పునర్విభజన ఎప్పుడు జరిగినా సరే.. సికింద్రాబాద్‌ను జిల్లా చేయాల్సిందేనని, అదేవిధంగా ఒక జిల్లాకు పీవీ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. బీసీ కులాల పేర్లు, ఉపకులాలకు అన్యాయం జరగకుండా జాగృతి తరఫున సమాచారం సేకరించి నివేదిక సిద్ధం చేస్తావన్నారు. ప్రభుత్వమే ఈ పని చేయాల్సి ఉన్నప్పటికీ.. గుంపు మేస్త్రీ చేస్తారన్న నమ్మకం లేదని పేర్కొన్నారు. కొత్త పార్టీ ఏర్పాటుకు కసరత్తు వేగంగా జరుగుతోందని, జాగృతి ఏదోరోజు కచ్చితంగా అధికారంలోకి వస్తుందని, అప్పుడు తెలంగాణ మలిదశ ఉద్యమం తొలి అమరుడు శ్రీకాంతాచారి జయంతి, వర్ధంతిని ప్రభుత్వపరంగా నిర్వహిస్తామన్నారు. ముచ్చర్ల సత్యనారాయణ వంటి ఉద్యమకారుల గురించి కొత్తతరం నాయకులకు తెలియాల్సి ఉందన్నారు. సింగరేణిలో సైట్ విజిటింగ్ సర్టిఫికేట్ విధానం ఎప్పట్నుంచో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని ప్రధాన నిబంధనగా పెట్టారన్నారు. కొంత మందికే సెలెక్టివ్‌గా టెండర్లు కట్టబెడుతున్నారని ఆరోపించారు.

## బీఆర్ఎస్ హయాంలో సింగరేణిలో అవకతవకలపై విచారణ జరగాలి

మొదటి పేజీ తరువాయి...కాగా నిజామాబాద్‌లోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రస్తుత సింగరేణి టెండర్లు గత ప్రభుత్వ హయాంలో జరిగినవేనని, అప్పుడు చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్, హరీశ్‌రావులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. వీరిద్దరు చేస్తున్న ప్రతీ ఆరోపణలపై తాము చర్చలకు సిద్ధమన్నారు. ఇదిలా ఉండగా.. మునిసిపల్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని, నిజామాబాద్ పరిధిలోని అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లను క్లీన్ స్వీప్ చేయాలని ఆ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలకు మహేశ్‌గౌడ్, ఇంచార్జి మంత్రి ఉత్తమ్ సూచించారు. గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించామని, ఇదే ఊపును మునిసిపల్ ఎన్నికల్లోనూ కొనసాగించాలన్నారు. కాగా, సింగరేణి టెండర్లలో ఫీల్డ్ విజిట్ నిబంధన తమ ప్రభుత్వమే తీసుకువచ్చినట్లుగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని, కానీ ఈ నిబంధన ఆ పార్టీ ప్రభుత్వ హయాం నుంచీ ఉందని టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్‌రెడ్డి అన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

మొదటి పేజీ తరువాయి...

చేసుకోవాలని మంత్రి సూచించారు. మనం చేసే మంచి పనులు ప్రజల్లో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. పంచాయతీలకు ఏ విధంగా నిధులు వస్తాయి.. పరిపాలన ఎలా చేయాలి.. పంచాయతీరాజ్ చట్టం ఎలా ఉంది.. సర్పంచ్‌లు ఏ విధంగా వ్యవహరించాలి.. తదితర అంశాలపై అవగాహన కల్పించడానికి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఏ పనికి ఏ నిధులు ఉపయోగించాలి, ఏ విధంగా నిధులు సేకరించాలనే అంశాలపై శిక్షణలో వివరిస్తున్నామన్నారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, వాటి అభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీలకు రెండు సంవత్సరాలుగా నిధులు రాలేదని, పలు సమస్యలను పరిష్కరించాల్సిన అవసరముందన్నారు. పంచాయతీల అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. సర్పంచ్‌లకు ప్రభుత్వం అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. సర్పంచ్‌లు సుపరిపాలన అందించి గ్రామాలను అభివృద్ధి పరుస్తూ రాష్ట్రంలో జగిత్యాల జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కోరారు.

## టాటా గ్రూప్ చైర్మన్‌తో
# సీఎం రేవంత్ భేటీ

దావోస్: దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి టాటా గ్రూప్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, పెట్టుబడుల అవకాశాలు, పారిశ్రామిక అనుకూల వాతావరణంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి 'తెలంగాణ రైజింగ్ విజన్-2047', ప్రభుత్వ విధానాలు, రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలను టాటా చైర్మన్‌కు వివరించారు. తెలంగాణ భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తోందని తెలిపారు. రాష్ట్రం పెట్టుబడుల కోసమే కాకుండా, తన విధానాలు, ఫ్యూచర్ విజన్‌ను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని సీఎం వివరించగా, తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చంద్రశేఖరన్ ప్రశంసించారు. హైదరాబాద్‌లోని ప్రధాన క్రీడా మైదానాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలనే ఆలోచనలను టాటా చైర్మన్‌తో సీఎం పంచుకున్నారు. ఈ క్రమంలో స్పోర్ట్స్ స్టేడియంల అభివృద్ధిలో ప్రభుత్వంతో కలిసి భాగస్వామిగా పనిచేయడానికి టాటా గ్రూప్ సిద్ధంగా ఉందని చంద్రశేఖరన్



తెలిపారు. దేశంలో ప్రతిభకు కొదవ లేదని, కానీ అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని 65 ప్రభుత్వ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మార్చేందుకు టాటా టెక్నాలజీస్‌తో కలిసి పనిచేస్తున్నామని సీఎం వెల్లడించారు. అలాగే ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్ సెంటర్లుగా అభివృద్ధి చేసే ప్రణాళికలను వివరించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఆనంద్ మహీంద్రా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు, 2036 ఒలింపిక్స్‌ను లక్ష్యంగా చేసుకుని క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యాలను సీఎం వివరించారు. హైదరాబాద్‌లో అమలు చేస్తున్న మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై టాటా చైర్మన్ ఆసక్తి చూపారు. రాజస్థాన్, మహారాష్ట్రల్లో నీటి వనరుల పునరుద్ధరణలో టాటా గ్రూప్‌నకు ఉన్న అనుభవాన్ని గుర్తు చేస్తూ, మూసీ అభివృద్ధిలో భాగస్వామిగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మూసీ నది చుట్టూ ఆర్థిక కార్యకలాపాలు పెరిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని సీఎం చెప్పారు. అదే విధంగా రాష్ట్రంలో హోటళ్లు, రిసార్టుల ఏర్పాటు అంశంపై కూడా చర్చ జరిపారు. మేడారం, వేములవాడ, భద్రాచలం వంటి ఆలయ ప్రాంతాల్లో హోటళ్ల ఏర్పాటుకు టాటా గ్రూప్ ఆసక్తి వ్యక్తం చేసింది. అలాగే శ్రీశైలం రహదారి వెంబడి అంతర్జాతీయ స్థాయి రిసార్ట్ ఏర్పాటు ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించింది. ఏఐ డేటా సెంటర్లు, సెమీకండక్టర్, ఈవీ తయారీ రంగాల్లో తెలంగాణలో కొత్త పరిశ్రమలు నెలకొల్పే అవకాశాలపై కూడా చంద్రశేఖరన్ ఆసక్తి చూపారు. ఈ సమావేశంలో మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అలాగే ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆ దృశ్యం.. జీవితం పట్ల
# నా దృక్పథాన్ని మార్చింది

న్యూఢిల్లీ : భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పలుమార్లు అంతరిక్షయానం చేసిన ఆమె.. తాజాగా తన స్పెస్ టూర్ అనుభవాలను పంచుకున్నారు. స్పెస్ జర్నీ తన జీవితంలో ఎంతో మార్పు తీసుకు వచ్చిందని ఆమె పేర్కొన్నారు. అంతరిక్షం నుంచి భూమిని ఓ గ్రహంగా చూసినప్పుడు.. జీవితం పట్ల తన దృక్పథం మారిందని తెలిపారు. పలు విషయాల్లో మనుషుల మధ్య విభేదాలు, గొడవలు పడటం చాలా సిల్లీగా అనిపిస్తుందన్నారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె 'ఐస్ ఆన్ స్టార్స్, ఫీట్ ఆన్ ది గ్రౌండ్' అనే అంశంపై ప్రసంగించారు. 'మనం అంతరిక్షంలోకి వెళ్లినప్పుడు ప్రతి ఒక్కరూ తమ ఇల్లు ఎక్కడుందో తెలుసుకోవాలని అనుకుంటారు. నేను కూడా అంతే. నా తండ్రి భారత్‌కు చెందిన వారు.. తల్లి స్లోవేనియా వ్యక్తి. అందుకే మొదట ఈ ప్రాంతాల గురించే చూశా. మొదట మనం ఉండే ప్రాంతం కోసం వెతికినా.. చివరకు భూమి అంతా ఒకటేనని తెలుసుకుంటాము. సముద్రాలు, మారుతున్న కాలాలు, ధృవాలు.. ఇలా అంతరిక్షం నుంచి భూ గ్రహాన్ని చూసినప్పుడు జీవితం పట్ల ఆలోచనా ధోరణి మారుతుంది. మనుషుల మధ్య విభేదాలపై మనకు ఉండే అభిప్రాయాన్ని మారుస్తుంది. మనమంతా ఒక్కటే కదా.. కలిసి మెలసి ఉండాలనే భావనను కలిగిస్తుంది. అదేవిధంగా ఓ ఇల్లాలిగా కుటుంబంలో గొడవలను గురించి



అర్థం చేసుకుంటా. నాకు, నా భర్తకు మధ్య వాదనలు జరుగుతుంటాయి. కానీ, అంతరిక్షం నుంచి భూమిని చూసినప్పుడు ఇవి చాలా సిల్లీగా అనిపిస్తాయి' అని సునీతా విలియమ్స్ పేర్కొన్నారు. సునీతా విలియమ్స్ నాసా లో దాదాపు మూడు దశాబ్దాలు పనిచేశారు. 2025 డిసెంబర్ 27న పదవీ విరమణ చేశారు. ఈ క్రమంలో మూడుసార్లు అంతరిక్షయానం చేసిన ఆమె.. 608 రోజులు స్పెస్ సెంటర్‌లో ఉండి సుదీర్ఘ కాలం అంతరిక్షయానం చేసిన వ్యోమగాముల జాబితాలో చేరారు. నాసా వ్యోమగాములలో అంతరిక్షంలో గడిపిన మొత్తం సమయం పరంగా ఆమె రెండవ స్థానంలో ఉన్నారు. ఒక అంతరిక్ష యాత్రలో ఎక్కువ రోజులు గడిపిన వారి జాబితాలో నాసా వ్యోమగామి బుచ్ విల్మోర్‌తో సమానంగా ఆమె ఆరవ స్థానంలో ఉన్నారు. వీరిద్దరూ నాసా మిషన్‌లో 286 రోజులు అంతరిక్షంలో గడిపారు. ప్రస్తుతం సునీతా విలియమ్స్ భారత్ పర్యటనలో ఉన్నారు.



**గళం మీది కలం మాది**

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

గురువారం, జనవరి 22, 2026




## సాంకేతిక శిక్షణతోనే యువతకు మెరుగైన ఉపాధి

**- యువతకు ప్రణాళిక బద్ధంగా ఉపాధి అవకాశాలు పెంచాలి**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి,జనవరి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ,జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ టీజీ ఐపాస్ కింద నూతన పరిశ్రమల ఏర్పాటుకు చేసుకున్న ప్రతి దరఖాస్తును పరిశీలించి నిర్దిష్ట గడువులోగా అనుమతులు జారీ చేయాలని,ప్రతి శాఖ వద్ద ఫైల్ మూమెంట్ ఎక్కడ ఆగడానికి వీలు లేదని,అనుమతుల జారీ అధికారులు నిబంధనలు పాటిస్తూ టైం బౌండ్ విధానంలో పని చేయాలని అన్నారు.లీడ్ బ్యాంక్ మేనేజర్,పరిశ్రమ శాఖ అధికారులు,టాస్క్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను తెలుసుకొని మన విద్యార్థులకు ఆ నైపుణ్యం ఉండేలా శిక్షణ కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్,లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటలతోనే శారీరక మానసిక దృఢత్వం

**- సర్పంచ్ ఆరె సంతోష్ - అప్పన్నపేటలో ఘనంగా సీఎం కప్ క్రీడలు**



పెద్దపల్లి,జనవరి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి మండలం అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం సీఎం కప్ 2025 రెండో ఎడిషన్ గ్రామ స్థాయి ఆటల పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి అప్పన్నపేట సర్పంచ్ ఆరె సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆటలు ఆడడం వల్ల శారీరకంగా,మానసిక దృఢంగా ఉంటారని,చదువుతో పాటు క్రీడలు కూడా జీవితంలో కీలకమని పేర్కొన్నారు.గతంలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు.పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వేల్పుల సురేందర్ మాట్లాడుతూ సీఎం కప్?లో భాగంగా వాలీబాల్, కబడ్డీ,ఖో-ఖో పోటీలను నిర్వహించి ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసినట్లు తెలిపారు.ఇక్కడ ఎంపికైన విద్యార్థులు తదుపరి మండల స్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం పురుషోత్తం,అశోక్, కనకయ్య, రాజేశ్వరరావు,సారయ్య,శ్రీనివాస్,భాస్కర్,సీఆర్పీ తిరుపతి,సోని, జ్యోతి, వాసంతి, పీఎస్ హెచ్ఎం వెంకటస్వామి,ట్రైనీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయుని ధర్మనిష్ట యువతకు స్ఫూర్తిదాయకం

**- బీసీ జేఏసీ చైర్ పర్సన్ దాసరి ఉష**

**- ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు**



పెద్దపల్లి,జనవరి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

మృత్యువును జయించిన చిరంజీవి,భక్త మార్కండేయ మహర్షి ఆశీస్సులు సమాజంపై ఎల్లప్పుడూ ఉండాలని బీసీ జేఏసీ చైర్ పర్సన్ దాసరి ఉష ఆకాంక్షించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని పద్మశాలీ భవనంలో మార్కండేయ జయంతి వేడుకలను పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షులు బత్తుల రమేష్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా పద్మశాలీ భవనంలో ప్రత్యేక హోమం,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన దాసరి ఉష స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కండేయ జయంతి ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజని కొనియాడారు.స్వల్ప ఆయుష్షు అని తెలిసినా భయపడకుండా,అచంచలమైన శివభక్తితో మార్కండేయుడు మృత్యువును సైతం గెలిచి చిరంజీవిగా నిలిచారని గుర్తుచేశారు.నేటి యువత మార్కండేయ మహర్షి జీవితం నుండి ఆత్మవిశ్వాసాన్ని, ధర్మనిష్టను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ పండుగ కేవలం ఒక వేడుక మాత్రమే కాదని,మానవ జీవనానికి సరైన మార్గాన్ని చూపే అద్భుత ఆధ్యాత్మిక సందేశమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నేతలు,ప్రతినిధులు కొండి సతీష్,ఆడెపు సుధాకర్,లక్ష్మీ,ధనుంజయ్,శ్రీనివాస్,అరుణతో పాటు పట్టణ పద్మశాలీలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## మంథని చరిత్రను చెరిపేసేందుకు

# శ్రీధర్ బాబు కుట్ర

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



పెద్దపల్లి,జనవరి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

మంథని పట్టణ ఉనికిని,దాని ప్రాచీన చరిత్రను రూపుమాపి,తన సొంత కుటుంబ పేరును ప్రతిష్టించుకోవడానికి ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు కుట్ర చేస్తున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు.బుధవారం మంథనిలోని రాజగృహలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ తాత ముత్తాతల కాలం నుంచి మంథనికి ఒక విశిష్టమైన చరిత్ర ఉందని,ఏ వ్యవస్థ ఎక్కడ ఉండాలో అప్పట్లోనే మేధావులు ఆలోచన చేసి పొందుపరిచారని ఆయన గుర్తు చేశారు.అయితే శ్రీధర్ బాబు తన తండ్రి పేరు పెట్టుకోవడం కోసం వందల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేస్తూ మంథని మూలాలను మట్టిలో కలిపే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.చారిత్రక నేపథ్యం ఉన్న మున్సిపాలిటీని తొలగించడం,సివిల్ ఆసుపత్రిని చెరువులో నిర్మించడం,జడ్జిల క్వార్టర్లను కూల్చివేయడం మరియు ఆర్అండ్బీ గెస్ట్ హౌస్?ను ఎక్కడో నిర్మించడం పట్టణ రూపురేఖలను అస్తవ్యస్తం చేయడమేనని మండిపడ్డారు.నూతనంగా నిర్మిస్తున్న రింగ్ రోడ్డుకు శ్రీపాద రింగ్ రోడ్డు అని పేరు పెట్టడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.ఇప్పటికే ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణంతో స్థానిక వ్యాపారులు ఇబ్బందులు పడుతుంటే,ఈ రింగ్ రోడ్డు వల్ల పట్టణ వ్యాపార రంగం మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో తమ హయాంలో ఒక్క ఇల్లు కూడా పోకుండా అభివృద్ధి చేశామని,బర్రెకుంటను అంబేద్కర్ నగర్ కుంటగా అభివృద్ధి చేసి నీటి వసతి కల్పించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.శ్రీధర్ బాబు చేస్తున్న ఈ అన్యాయాలను నిలదీయకపోతే మంథని పేరును దుద్దిళ్ల శ్రీపాద పట్టణంగా మార్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ విషయంలో పట్టణంలోని మేధావులు,సీనియర్ సిటిజన్లయిన గంగాధర్,సువర్ణ చంద్రశేఖర్,మాదాటి ప్రభాకర్ రెడ్డి,కొండపాక సత్య ప్రకాష్,మారుతి,రమేష్ బాబు వంటి ప్రముఖులకు తమ నాయకులు స్వయంగా కలిసి లేఖలు అందజేస్తారని తెలిపారు.మంథని అస్థిత్వాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ నోరు విప్పాలని,లేకపోతే చరిత్ర మనల్ని క్షమించదని పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర?స్ నాయకులు తగరం శంకర్ లాల్,శంకర్ గౌడ్,కనవేన శ్రీనివాస్,ఆరెపల్లి కుమార్,రాజు గౌడ్, పుప్పాల తిరుపతి,లచ్చన్న,సమ్మయ్య మంథని లక్ష్మణ్,పిల్లి సత్తన్న,కామ తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

**- ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ**

**- ఇంటర్ పరీక్షల కోసం 22 పరీక్షా కేంద్రాల ఏర్పాటు - అదనపు కలెక్టర్ డి.వేణు**



పెద్దపల్లి,జనవరి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.జిల్లాలో జనరల్,వొకేషనల్ కలిపి మొత్తం 7 వేల 965 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఏర్పాటు చేసిన 22 పరీక్ష కేంద్రాలలో ఇంటర్ థియరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు.పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు.రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదివే ఇంటర్ విద్యార్దులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పరీక్షా కేంద్రాలలో పనిచేసే ఇన్విజిలేటర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు.పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని,పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్న పత్రాల కవర్ సీళ్లు ఓపెన్ చేయాలని,ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు,కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కల్పన, పెద్దపల్లి ఆర్డీఓ గంగయ్య,ఏసీపీ జి.కృష్ణ,కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్,మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్,రమేష్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు



**-అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి,జనవరి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత కలెక్టరేట్ లోని గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని,జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు,సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు.గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి జాతీయ పతాక ఆవిష్కరణ ఏర్పాట్లు,గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ,రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు.గణతంత్ర వేడుకల డయాస్,సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని,దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు.ఏఎన?ం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే శిభిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.ముఖ్య అతిథి గా జిల్లా కలెక్టర్ అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా అందజేయాలని అన్నారు.గణతంత్ర వేడుకల అవసరమైన మేర త్రాగు నీటి క్యాన్లు ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.గణతంత్ర దినోత్సవ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం పాఠశాల విద్యార్థులను తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ విద్యాశాఖ అధికారికి సూచించారు.అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య,ఏసీపీ జి.కృష్ణ,కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్,మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్,రమేష్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఐదు లక్షల ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**- మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి**



ఎండపల్లి, జనవరి 21 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన జల్లెల కుమారస్వామి తండ్రి రాజయ్య అనారోగ్యరీత్యా హాస్పిటల్ లో అడ్మిట్ కాగా వైద్యుల సూచన మేరకు వారి కుటుంబ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేంధర్ రెడ్డిని కలువగా శైలేందర్ రెడ్డి రాష్ట్ర మంత్రి ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లగా మంత్రి వెంటనే స్పందించి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 5,00,000 (ఐదు లక్షల రూపాయలు) ఎల్ వో సి మంజూరు చేయించి వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది దీనికి సహకరించిన మంత్రి గారికి మరియు ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు తాటిపర్తి శైలేందర్ రెడ్డి కి జల్లెల్ల కుమారస్వామి వారి తల్లి దండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు



ఎండపల్లి, ధర్మారం జనవరి 21 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రం లో పద్మశాలి కుల బాంధవుల ఆరాధ్య దైవమైన మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రం లోని స్థానిక మార్కండేయ స్వామి దేవాలయం లో జయంతి వేడుకలను పద్మశాలి కుల బాంధవులు వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయం లో అర్చకులు రాజేశం మార్కండేయ స్వామికి మహా రుద్రాభిషేకం తో పాటు ప్రత్యేక పూజలను నిర్వహించగా పద్మ శాలి కుల బాంధవులు, భక్తులు భక్తి శ్రద్దలతో పూజల లో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ పెద్దలు ఒడ్నాల శంకరయ్య దాసి రవీందర్ డాక్టర్ కామిని శ్రీనివాస్, ఒడ్నాల రవి, ఒడ్నాల కైలాసం, ఎలిగేటి మల్లేశం, ఎలిగేటి మహేందర్, విట్ట రవి, ఒడ్నాల సతీష్, సామల కొమరయ్య, ఒడ్నాల రాజ్ కుమార్, గుడిమల్ల సురేష్, సిరిమల్ల మోహన్, ఉప్పా లంచ దయానంద్, కూరపాటి మల్లేష్, బుదారపు నరేష్, సాంబారి మల్లేష్, సాంబారి అంజి, జోగు గంగాధర్, బుధారపు శ్రీకాంత్, బుదారపు భార్గవ్, గౌడ శేఖర్, భజన భక్తులు వేణుగోపాల రావు, దేవి రాజలింగయ్య, నార ప్రేమ్ సాగర్, కాంపెల్లి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవల్లో అలసత్వం వద్దు

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశం**

**- మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**



పెద్దపల్లి,జనవరి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఎంసిహెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం పెద్దపల్లి పట్టణంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి లోని హెల్ప్ డెస్క్,స్కానింగ్ రూమ్,చిన్న పిల్లల వార్డు,ఆప్తామాలజిస్ట్ ఓపి వార్డ్,ఫార్మసి, ఆర్థో,జనరల్ వార్డులను, ప్రసూతి ఓపి,పాలాటివ్ కేర్ వార్డ్,డయాగ్నోస్టిక్ హబ్,బ్లడ్ బ్యాంక్ లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఫార్మసీ స్టోర్ లో అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు.ల్యాబ్ లో రక్త పరీక్షల నిర్వహణకు ఏమైనా పరికరాలు అవసరం ఉంటే వివరాలు అందించాలని అన్నారు.ఎం.సి.హెచ్ నందు గర్భిణీ మహిళలకు,పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏవైనా పరికరాలు అవసరమైతే ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు.అనంతరం పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి పనులను కలెక్టర్ పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,పి.ఓ.డాక్టర్ వాణిశ్రీ,ఆర?ంఓ డాక్టర్ విజయ్,జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజాకలం

గురువారం, జనవరి 22, 2026


# ఇస్రోకు ఏమైంది?

ఇస్రో ఎంతో విలువైనదిగా భావించే పీఎస్ఎల్వీ రాకెట్ ఇప్పుడు వరుస వైఫల్యాలను ఎదుర్కొంది.ఇస్రో వాణిజ్య ఉపగ్రహ ప్రయోగ విభాగమైన న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) జనవరి 12న పీఎస్ఎల్వీ–సీ62 ద్వారా మొత్తం 16 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపే ప్రయోగాన్ని నిర్వహించింది. వీటిలో ఈఓఎస్–ఎన్1 ఉపగ్రహం కూడా ఉంది.కానీ, రాకెట్ పనితీరులో ఒక లోపం తలెత్తిందని ఇస్రో తెలిపింది. రాకెట్ వెళ్లాల్సిన మార్గం నుంచి పక్కకు తప్పుకుందని వెల్లడించిన ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ దీనిపై త్వరలోనే పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహిస్తామని చెప్పారు.కిందటేడాది మే నెలలో ఇస్రో ప్రయోగించిన పీఎస్ఎల్వీ–సీ61 ప్రాజెక్టు కూడా విఫలమైంది. దీంతో పీఎస్ఎల్వీ రాకెట్లకు ఇది వరుసగా రెండో వైఫల్యమని నిపుణులు భావిస్తున్నారు.ఇస్రో ఇప్పటివరకు పీఎస్ఎల్వీ రాకెట్లతో 63 మిషన్లు పూర్తి చేసింది. చంద్రయాన్–1, మంగళ్యాన్ (మార్స్ ఆర్బిటర్ మిషన్), సూర్యుడిని పరిశోధించే ఆదిత్య ఎల్–1 వంటి కీలక మిషన్లలో ఇస్రో పీఎస్ఎల్వీ రాకెట్లనే ఉపయోగించింది. 2017లో ఒకే మిషన్‌లో 104 ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపి ప్రపంచ రికార్డు సృష్టించింది.ఇస్రో చేపట్టిన పీఎస్ఎల్వీ–సీ61మిషన్ 2025 మే 18న విఫలమైంది. ఇస్రో చరిత్రలో దీన్ని అత్యంత అరుదైన వైఫల్యాల్లో ఒకటిగా పరిగణిస్తారు. దాదాపు 8 నెలల విరామం తర్వాత, ఇప్పుడు (జనవరి 12) పీఎస్ఎల్వీ రాకెట్ మరోసారి గమ్యాన్ని చేరుకోలేకపోయింది.కానీ, ఈ సమస్య ఇక్కడితోనే ముగియదని మొహాలీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ ప్రొఫెసర్ డాక్టర్ టి.వి. వెంకటేశ్వరన్ అన్నారు.కిందటేడాది మే నెలలో చేపట్టిన సీ61 ప్రయోగం ఎందుకు విఫలమైందో ఇప్పటికీ స్పష్టమైన కారణాలు తెలియరాలేదు'మామూలుగా ఏ రాకెట్ ప్రయోగం జరిగినా, అది విజయవంతమైనా లేదా విఫలమైనా దాని పనితీరుపై లోతైన విశ్లేషణ జరుగుతుంది. గతంలో ఏదైనా ప్రాజెక్టు విఫలమైతే దానిపై ఇచ్చే 'ఫెయిల్యూర్ అసెస్‌మెంట్ రిపోర్ట్' చాలా పారదర్శకంగా ఉండేది.పీఎస్ఎల్వీ–సీ61 ప్రాజెక్టుకు సంబంధించిన ఫెయిల్యూర్ అసెస్‌మెంట్ రిపోర్టును ప్రధాన మంత్రి కార్యాలయానికి పంపారు. కానీ, ఇప్పటికీ దాన్ని బహిరంగంగా విడుదల చేయలేదు. ఆ ప్రయోగం ఎందుకు విఫలమైందో అసలు కారణాలు ఇప్పటికీ ప్రజలకు తెలియడం లేదుభారత అంతరిక్ష రంగ నియంత్రణ సంస్థ ఇన్–స్పేస్ రాబోయే పదేళ్ల కోసం ఒక భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.'ప్రపంచ అంతరిక్ష మార్కెట్‌లో 2033 నాటికి భారత్ వాటాను 8 శాతానికి పెంచడం. తద్వారా భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను 44 బిలియన్ డాలర్లకు చేర్చడమే మా లక్ష్యం' అని తన భవిష్యత్ ప్రణాళికల్లో ఇన్ –స్పేస్ పేర్కొంది.ప్రపంచ అంతరిక్ష మార్కెట్‌లో 2023 నాటికి భారత్ వాటా 2 శాతంగా ఉందని, భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ 8.4 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఇన్–స్పేస్ వెల్లడించింది.ప్రభుత్వ మద్దతు బలంగా ఉండటం, సాంకేతిక అభివృద్ధి, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ద్వారా ఈ లక్ష్యం సాధ్యమవుతుందని ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్) అభిప్రాయపడింది. 'అంతర్జాతీయ మార్కెట్‌ను ఆకర్షించాలని చూస్తున్న తరుణంలో ఇస్రో గర్వంగా భావించే పీఎస్ఎల్వీ రాకెట్ రెండుసార్లు విఫలం కావడం ఇస్రోకు ఆందోళన కలిగించే విషయం. ఎందుకంటే అంతర్జాతీయ మార్కెట్‌లో పీఎస్ఎల్వీ రాకెట్ విశ్వసనీయత ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారుతుంది' అనే అభిప్రాయం బలపడుతోంది. పీఎస్ఎల్వీకి ఇప్పుడు తగిలిన ఎదురుదెబ్బల నుంచి పాఠాలు నేర్చుకొని తర్వాతి ప్రయోగాలను మరింత పకడ్బందీగా నిర్వహిస్తామని వార్తా ఏజెన్సీ ఏఎన్ఐతో శాస్త్రవేత్త సువేందు పట్నాయక్ అన్నారు. 'రైలు బోగీలు ఒకదానితోఒకటి ఎలా అనుసంధానమై ఉంటాయో, అలా పీఎస్ఎల్వీ కూడా 4 రాకెట్ల కలయిక. ప్రయోగించడానికి రాకెట్ సిద్ధంగా ఉన్నప్పుడు, కింద నుంచి పైకి వరుసగా పీఎస్1, పీఎస్2, పీఎస్3, పీఎస్4 అనే నాలుగు విభాగాలు అనుసంధానమై ఉంటాయి. ఇందులో పీఎస్1, పీఎస్3లలో ఘన ఇంధనం ఉంటుంది. మిగతా రెండింటిలో ద్రవరూప ఇంధనం నింపుతారు' అని ఆయన వివరించారు.'పీఎస్1లో ఉండే ఘనరూప ఇంధన రాకెట్, భూమి నుంచి గురుత్వాకర్షణ శక్తికి వ్యతిరేకంగా పైకి లేవడానికి కావాల్సిన ప్రొపల్షన్‌ను అందిస్తుంది. ఈ దశలో నిశ్చల స్థితిలో ఉన్న రాకెట్ థ్రస్ట్‌ను అందుకొని పైకి కదులుతుంది. అయితే ఈ దశలో భూమి నుంచి కొన్ని కిలోమీటర్ల ఎత్తు వరకే రాకెట్ ఎగరగలదు' అని ఆయన వివరించారు.'పీఎస్2లో ద్రవ ఇంధనం ఉంటుంది. రాకెట్ ఏ దిశలో వెళ్లాలనే అంశాన్ని ఇది నిర్ణయిస్తుంది. అలాగే, రాకెట్ ఏ కక్ష్యలోకి వెళ్లాలో కూడా ఈ దశలోనే ఖరారవుతుంది.దీని తర్వాత మూడో దశలో మళ్లీ ఘన ఇంధనాన్ని ఉపయోగించుకొని అంతరిక్షంలో రాకెట్ మరింత ఎత్తుకు వెళుతుంది.చివరిదైన నాలుగో దశలో ద్రవ ఇంధనం ఉంటుంది. ఇది ఉపగ్రహాలను వాటి నిర్దేశిత కక్ష్యలో కచ్చితంగా ప్రవేశపెట్టేలా చేస్తుంది' అని వెంకటేశ్వరన్ తెలిపారు.పీఎస్ఎల్వీ–సీ62 ప్రాజెక్టులో రాకెట్ మూడో దశ వరకు అనుకున్న విధంగానే ముందుకు సాగిందని వెంకటేశ్వరన్ చెప్పారు.ఈ దశకు చేరుకున్నాక ఒక పెద్ద సమస్య ఎదురైనట్లు తెలిపారు.ఆవిరి పీడనం తగినంత లేకపోవడమే ఈ సమస్య రావడానికి కారణమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారని పేర్కొన్న వెంకటేశ్వరన్, దీని వెనుక ఉన్న శాస్త్రీయ కారణాన్ని సులభంగా వివరించే ప్రయత్నం చేశారు.'గాలితో నిండిన బెలూన్ మూతిని తెరిస్తే అది వ్యతిరేక దిశలో వేగంగా వెళ్తుంది. కానీ, బెలూన్ మూతినివెడల్పుగా తెరిస్తే, గాలి వేగంగా బయటకు వెళ్లిపోయి బెలూన్ వేగం మారొచ్చు. రాకెట్ విషయంలో కూడా ఇలాగే జరిగింది. రాకెట్ నడుస్తున్నప్పుడు, దాని పొగ బయటకు వచ్చే ముక్కు భాగం (నాజిల్) వద్ద అనుకున్న స్థాయిలో ఒత్తిడి (ప్రెజర్) ఏర్పడలేదు' అని ఆయన వివరించారు.అయితే నాజిల్ వద్ద ఈ పీడనం సరిగ్గా ఏర్పడకపోవడానికి కారణం ఏమిటనేదే ఇక్కడ అసలు సమస్య.'నాజిల్ విరిగి ఉండొచ్చు. లేదా పీఎస్3 ఇంధనంలో సమస్య ఉండొచ్చు. అంటే రాకెట్‌లో ఘన ఇంధనాన్ని నింపేటప్పుడు సరైన నిష్పత్తిలో అది లేకపోవచ్చు. అసలైన కారణం ఏమిటనేది ఇస్రో ఇంకా ప్రకటించలేదు' అని వెంకటేశ్వరన్ చెప్పారు."అయితే, 2025 మే నెలలో విఫలమైన సీ61 ప్రాజెక్టులో కూడా సరిగ్గా ఇదే మూడో దశలో ఇటువంటి సమస్యే రావడం ఆందోళనకరమని" ఆయన అన్నారు."దీనికి సంబంధించిన నివేదికను బహిరంగంగా విడుదల చేయలేదని" కూడా ఆయన తెలిపారు.'ఒక రాకెట్ ప్రయోగం తర్వాత దానికి సంబంధించినపూర్తి నివేదిక తయారు చేస్తారు. ఈ నివేదిక ద్వారానే ఇస్రోకు విడిభాగాలు అందించిన వారు నాణ్యమైనవి ఇచ్చారా? ఇస్రోలో తగినంతగా పరీక్షలు చేయకుండానే పంపించారా? ఎవరిది తప్పు? అసలు తప్పు ఎక్కడ జరిగింది? అనేది తెలుసుకోవడం సాధ్యమవుతుంది.

## తెలంగాణలో ఒకేసారి రెండు గిరిజన జాతరలు

హైదరాబాద్ : తెలంగాణలో గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే రెండు మహా జాతరలు ఒకేసారి జరుగుతుండటం విశేషం. వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్‌లో నాగోబా జాతర, అలాగే ప్రపంచ ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరతో రాష్ట్రం భక్తి శ్రద్ధలతో వెల్లివిరుస్తోంది.ఈ నెల 28 నుంచి 31 వరకు మేడారం జాతర జరగనుండగా, ఇప్పటికే 10 రోజుల ముందుగానే సందడి మొదలైంది. దేశం నలుమూలల నుంచి భక్తులు మేడారం గ్రామానికి భారీగా తరలివస్తున్నారు. కోట్లాది మంది భక్తులు హాజరయ్యే ఈ జాతరను. తెలంగాణ కుంభమేళా గా అభివర్ణిస్తారు. ఎంతటి రద్దీ ఉన్నా ఇప్పటి వరకు తొక్కిసలాటలు జరగక పోవడం ఈ జాతర ప్రత్యేకతగా నిలుస్తోంది.ఇదే సమయంలో కేస్లాపూర్‌లో నాగోబా జాతర ఘనంగా కొనసాగుతోంది.





## ధర్మపురి లో పలు అభివృద్ధి కార్యక్రమాల

# శంకుస్థాపనలు చేసిన ఉప ముఖ్యమంత్రి

- లక్ష్మీనరసింహస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉపముఖ్యమంత్రి, మంత్రులు
- పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రుల తో కలిసి ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





ఎండపల్లి, ధర్మపురి జనవరి 21 : (ప్రజాకలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం లో బుధవారం రోజున పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి శంకుస్థాపనలు చేసిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో విద్య, వైద్యం, అన్ని వర్గాల సంక్షేమం తో పాటుగా శుద్ధ నీటి వ్యవస్థల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. జగిత్యాల జిల్లాలోని పుణ్య క్షేత్రమైన ధర్మపురి నియోజకవర్గ కేంద్రం లో బుధవారం రోజున పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి శ్రీకారం చుట్టారు. యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణానికి 200 కోట్లు రూపాయలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనానికి 10 కోట్లు రూపాయలు, ఎన్టీపీ ప్లాంటు (శుద్ధ త్రాగు నీటి కేంద్రం) నిర్మాణానికి 24.5కోట్లు రూపాయలు, ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణానికి 2 కోట్లు రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణం చేపట్టను న్నట్లు వివరించారు. తమ ప్రజా ప్రభుత్వం రాష్ట్రం లో విద్య, వైద్యం, సంక్షేమ రంగాల అభివృద్ధికి సంకల్పబద్ధంగా పని చేస్తోందన్నారు. ఒక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పిల్లలు చదువులో ముందుకు రావాలి వారికి నాణ్యమైన వసతులు అందాలి అనే భావనతో ఈ కార్య క్రమాలు చేపట్టామన్నారు. జిల్లా లో ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల నిర్మాణానికి 200 కోట్లు కేటా యించాం. ఒకే ప్రాంగణం లో విద్య, ఆటలు, హాస్టల్, ల్యాబ్స్, డైనింగ్, క్రీడలు అన్నీ ఉండేలా ప్రణాళిక రూపొందించాం. పేద కుటుంబాల పిల్లలకు మంచి అవకాశాలు ఇస్తే వారు సమాజం లో పెద్దస్థాయికి ఎదుగుతారని మేము నమ్ము తున్నాం. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 10 కోట్లు మంజూరు చేశాం. ఈ కళాశాల దశాబ్దాలుగా తాత్కాలిక భవనాల్లో నడుస్తోంది ఇప్పుడు శాశ్వత భవనం నిర్మాణం తో విద్యార్థులకు ప్రయోగశాలలు, లైబ్రరీ, ఇతర సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. త్రాగు నీటి సమస్యను పరిష్కరించే దిశగా 17 కోట్ల రూపాయల తో ఎన్టీపీ ప్లాంట్?ను ఏర్పాటు చేస్తు న్నాం. ఆరోగ్యానికి నీరు ఎంత ముఖ్యమో అందరికీ తెలుసు శుద్ధ నీరు అందితే అనారోగ్య సమస్య లు తగ్గుతాయి. ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణానికి2 కోట్లు కేటాయించాం. అనేక మంది విద్యార్థులు వసతి లేకపోవడం వల్ల చదువు ఆపాల్సి వస్తోంది. ఆ సమస్య ఇప్పుడు ఉండదు మంచి పఠన వాతావరణం లభిస్తుంది వెనుకబడిన వర్గాలు చదువుల లో, ఉద్యోగాల్లో, సమాజ నిర్మాణం లో ముందుకు రావాలంటే ప్రభు త్వం చేయాల్సిన పని మేము చేస్తున్నాం. అభివృద్ధి అంటే కేవలం భవనాల నిర్మాణం కాదు ప్రజల జీవితాలలో మార్పు రావడం. జగిత్యాల జిల్లాకు అభివృద్ధి చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి. వాటిని దశల వారీగా పూర్తి చేస్తున్నాం. మరిన్ని పనులు కూడా త్వరలో ప్రకటిస్తాం రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్య క్రమాలను వేగవంతం చేస్తున్నాం

ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం ఎన్నికల సమయం లో చేసిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం పారదర్శకత, నిబద్ధత, సంకల్పం తో ముందుకు సాగుతున్నాం

జగిత్యాల జిల్లాకు విద్య, వైద్యం , సంక్షేమ రంగాల్లో మంచి అవకాశా లు రావడానికి కొత్త ప్రణాళికలు కూడా సిద్ధం చేస్తున్నాం. యువత కు ఉద్యోగాలు, చదువు, నైపుణ్యా ల పెంపుకై ప్రత్యేక కార్యక్రమాలు తీసుకొస్తాం. ప్రజలు మాకు ఇచ్చిన ఆశీస్సులకు ధన్యవాదాలు తెలి యజేస్తున్నాను. మీ మద్దతు ఉంటే మరిన్ని అభివృద్ధి కార్యక్ర మాలు తీసుకువస్తాం. అందరికీ అభివృద్ధి అందించే సమాన అవకాశాల రాష్ట్రాన్ని నిర్మించడమే మా లక్ష్యం అన్నారు ఈ సంద ర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కు వ్యవసాయం వెన్నెముక రైతు లు బలంగా ఉంటే రాష్ట్రం బలంగా ఉంటుంది. రైతు కుటుంబాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టింది. ఎరువు లు, విత్తనాలు, మద్దతు ధర, సాగునీటి సదుపాయాల కల్పన మార్కెట్ లింకేజీ అన్న అంశాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం తో చూస్తోంది. గతం లో రైతులు ఎదుర్కొన్న అనేక సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పంటల భీమా, పంటల నిల్వ, పంటల మార్కెటింగ్ వంటి అంశాల్లో ఆధునిక విధానాలు అమలు చేస్తున్నాం. వ్యవసాయం మాత్రమే కాదు గ్రామీణాభివృద్ధి కూడా తిరుగులేని ప్రాధాన్యం కలిగిన రంగం గ్రామాల్లో విద్య, ఆరోగ్యం, నీరు, రహదారులు మెరుగైందే రైతు కుటుంబాల భవిష్యత్తు కూడా మెరుగుపడుతుంది. అందు కే ఈ జిల్లాలో విద్య, త్రాగునీరు, సంక్షేమ రంగాల్లో భారీ మొత్తం లో నిర్మాణాలు చేపట్టాం. ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనానికి 200 కోట్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ. 10 కోట్లు, ఎన్టీపీ త్రాగునీటి ప్లాంట్‌కు రూ. 24.5 కోట్లు, అలాగే ఎస్సీ బాలుర వసతిగృహానికి రూ. 2 కోట్లు కేటాయించడం ద్వారా గ్రామీ ణ ప్రాంతంలో మౌలిక వసతులు బలోపేతం అవుతున్నాయి. విద్య తో పాటు నైపుణ్యాలు పెరిగితే రైతు కుటుంబాల పిల్లలు కొత్త రంగాల్లో ముందుకు సాగుతారు వ్యవసాయ రంగానికే పరిమితం కాకుండా రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా భాగస్వాము లు అవుతారు. మా ప్రభుత్వం యువతకు నైపుణ్యాల పెంపును కూడా ముఖ్య ఆవశ్యకతగా చూస్తోంది. రాష్ట్రంలో సాగునీరు అందించే ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నాం.

మైక్రో ఇరిగేషన్, డ్రిప్, స్ప్రింక్లర్ వంటి ఆధునిక నీటి పారుదల పద్ధతులను రైతులకు అందుబాటులోకి తీసుకొస్తున్నాం వ్యవసాయం లాభదాయకంగా మారే దిశగా మార్కెట్ వ్యవస్థలో కూడా సంస్కరణలు ప్రవేశ పెడు తున్నాం. రైతుల పట్ల ప్రభుత్వం బాధ్యత తో వ్యవహరిస్తోంది. రైతు ఆత్మగౌరవం పరిరక్షించడం మా ప్రభుత్వ లక్ష్యం. రైతు కుటుంబా ల్లో ఎవ్వరూ వెనుకబడి పోకుండా రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు చర్యలు తీసు కుంటున్నాం. ఈ జిల్లాలో చేపట్టిన విద్యా, నీటి, సంక్షేమ నిర్మాణాల తో గ్రామీణ ప్రాంతం అభివృద్ధి పథం లో ముందుకు సాగుతుంది ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిల బెట్టుకునేలా ప్రతి కార్యక్రమం ప్రణాళికా బద్ధంగా అమలు చేస్తున్నాం. గ్రామీణాభివృద్ధి అంటే రాష్ట్ర అభివృద్ధే ఆ దిశగా మేము కట్టుబడి ఉన్నాం అని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ

సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం తో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోంది కేవలం పథకాలు ప్రకటించడం కాదు ఆ పథకాలు లక్ష్యానికి చేరేలా కార్యాచరణ రూపొందించ డం మా బాధ్యత ప్రాధాన్యం ప్రత్యేకంగా విద్యారంగం లో పేద, వెనుకబడిన, అగ్రహార ప్రాంతాల విద్యార్థులకు మంచి వాతావరణం అందించడానికి ప్రభుత్వం కట్టు బడి ఉంది. విద్య ఉండాలి అంటే వసతి, ఆహారం, భద్రత, పఠన వాతావరణం అన్నీ ఉండాలి అందుకే ఈ జిల్లాలో ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణానికి 2 కోట్లు కేటాయించాం వసతిగృహాలు నిర్మించడం ద్వారా అనేక మంది విద్యార్థులు నగరాలకు వలస వెళ్లే సమస్య తగ్గుతుంది. వారి కుటుంబాల పై ఆర్థిక భారం తగ్గుతుంది. చదువు మీద దృష్టి పెట్టే అవకాశం పెరుగుతుంది గ్రామాలు, మండలాలు, జిల్లాల పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వసతి లభించడం అనేది సామాజిక న్యాయం దిశగా ఒక ముందడుగు. విద్య అవకాశా లు అందుబాటులో ఉన్నప్పటికీ వసతి లేకపోవడం వల్ల వెనుక బడిన వర్గాలు ఎదుర్కొన్న సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకుంది. ఇది ఒక్క వసతి గృహం మాత్రమే కాదు రాష్ట్ర వ్యాప్తంగా వసతిగృహాల నిర్మాణా న్ని దశలవారీగా చేపడుతున్నాం విద్యార్థుల సంక్షేమం అంటే సామాజిక శక్తి పెరగడం. అదే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది ఈ జిల్లాలో చేపడుతున్న విద్య, నీరు, సంక్షేమ నిర్మాణాలు కలిసి గ్రామీణ అభివృద్ధిని వేగవంతం చేస్తాయి ఇంటిగ్రేటెడ్ పాఠశాల, డిగ్రీ కళాశాల, ఎన్టీపీ త్రాగునీటి కేంద్రం, వసతిగృహం ఈ నాలుగు నిర్మాణాలు సమాజం లోని పలు వర్గాలకు లాభాన్ని అందించే విధంగా ఉన్నవి. వెనుకబడిన వర్గాలు ఉద్యోగ రంగంలో, విద్య రంగంలో, వ్యవసాయ రంగంలో, పారిశ్రామిక రంగంలో ముందుకు రావడానికి ప్రభుత్వం వివిధ పథకాలు రూపొందిస్తోంది. అంకిత భావం తో పనిచేసే విద్యార్థులు అవకాశాన్ని పొందడానికి ప్రభు త్వం అడ్డుగా ఉండదు, నిలబడు తుంది. సంక్షేమం అంటే కేవలం సబ్సిడీలు కాదు. అవకాశాలు అందించడం. ఆ అవకాశాలు సమానంగా అందేలా చేయడం అదే మా ప్రభుత్వ ధ్యేయం ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మా బాధ్యత రాష్ట్ర అభివృద్ధి అంటే కేవలం పట్టణాల అభివృద్ధి కాదు, గ్రామాలకు అభివృద్ధి రావడం వెనుకబడిన వర్గం ముందుకు రావడం విద్యార్థుల భవిష్యత్తు వెలిగిపోవడం.జగిత్యాల జిల్లాళలో ప్రారంభించిన ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా సంబంధిత శాఖలు, అధికారులు సమన్వయం తో పనిచేయాలని సూచించారు.

# దళిత వ్యతిరేక శక్తులపై ఉక్కుపాదం మోపాలి

## - చెగువీర యూత్ ఆగడాలపై పోలీసులకు ఫిర్యాదు
## - నిందితులపై కఠిన చర్యలకు బొంకూరి కైలాసం డిమాండ్

పెద్దపల్లి,జనవరి21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పట్టణంలోని 24, 25వ వార్డుల పరిధిలో నిర్మించనున్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కమ్యూనిటీ భవన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటన వెనుక చెగువీర యూత్ అనే గుంపు ప్రమేయం ఉందని అంబేడ్కర్ కమ్యూనిటీ భవనం అధ్యక్షులు బొంకూరి కైలాసం ఆరోపించారు. ప్రభుత్వం కేటాయించిన ఎస్సీ కమ్యూనిటీ స్థలంలో,2020లో అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి 19.50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయగా,2022 డిసెంబర్ 19న అధికారికంగా భూమి పూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఏర్పాటు చేసినట్లు కైలాసం పేర్కొన్నారు. అయితే ఎన్నికల కోడ్ కారణంగా భవన నిర్మాణం తాత్కాలికంగా నిలిచిపోయింది. ఈ క్రమంలోనే చెగువీర యూత్ పేరుతో కొంతమంది



యువకులు అక్కడ అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడం ప్రారంభించారని,దీనిని ప్రశ్నించినందుకు కక్ష గట్టి అంబేడ్కర్ ఫ్లెక్సీలను తొలగించి,చివరకు శిలాఫలకాన్ని పగలగొట్టారని కైలాసం ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది ఫిబ్రవరిలో పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, తాజాగా జనవరి 26 వేడుకలను అడ్డం పెట్టుకుని ఉద్దేశపూర్వకంగా ఈ దాడికి పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులుగా చంద్రగిరి ఉదయ్,ఆరేపల్లి మానస్,ఆరేపల్లి మనోజ్,ఆరేపల్లి మల్లి అనే వారిని పేర్కొంటూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కైలాసం వెల్లండించారు. నిందితులపై నాన్?బైలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని,దళితుల అభివృద్ధి కోసం కేటాయించిన స్థలంలో అక్రమాలను సహించబోమని ఆయన హెచ్చరించారు.



## కోనరావుపేట పద్మశాలి సంఘం చేత సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామాభివృద్ధి కమిటీకి ఘన సన్మానం

మెట్ పల్లి రూరల్ జనవరి 21:(ప్రజా కలం):కోనరావుపేట పద్మశాలి సంఘం సభ్యులు గ్రామ సర్పంచ్ మారు గంగారెడ్డి గారు, ఉప సర్పంచ్ జక్కని పరందాములు గారిని గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ మారు సాయి రెడ్డి, వైస్ చైర్మన్ సంకె సంజీవ్, అనిరెడ్డి మారుతి రెడ్డి గారితో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొని నాయకులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పారు. కార్యక్రమం తరువాత గ్రామాభివృద్ధికి పద్మశాలి సంఘం తరఫున పూర్తి సహకారం అందిస్తామని నాయకులు హామీ ఇచ్చారు.

### ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా

# కేసులు నమోదు చేస్తామన్న ఎస్సై



ఎండపల్లి, ధర్మారం జనవరి 21 : ( ప్రజా కలం ప్రతినిధి )

ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రం లో ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. మద్యం మత్తు లో వాహనాలు నడుపుతూ పట్టుపడితే డ్రంక్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామన్నారు. డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడ వద్దని, ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ పెట్టుకో వాలని, ఓవర్ స్పీడ్ తో వాహనా లు నడపవద్దని సూచించారు అలాగే మైనర్లు వాహనాలు నడపవద్దని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ధర్మారం ఎస్సై ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# ఉక్కు చక్రాల స్వైరవిహారం

## - రోడ్డుపై కేజ్‌వీల్స్ ట్రాక్టర్..యజమానికి రూ.5వేల జరిమానా



పెద్దపల్లి,జనవరి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

నిబంధనలకు విరుద్ధంగా తారు రోడ్డుపై కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్‌ను నడిపినందుకు ఓ యజమానికి అధికారులు భారీ జరిమానా విధించారు. సుల్తానాబాద్ మండలం నీరుకుళ్ల గ్రామంలో ఎస్సై చంద్రకుమార్ తనిఖీలు నిర్వహిస్తుండగా,కేజ్ వీల్స్‌తో వెళ్తున్న ఓ ట్రాక్టర్ పట్టుబడింది. విచారణలో ఆ వాహనం రంగంపల్లె పరిధిలోని నీరుకుళ్ల గ్రామానికి చెందిన సాగర్‌రావుదిగా పోలీసులు గుర్తించారు. కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లను రోడ్లపై నడపడం వల్ల రహదారులు తీవ్రంగా దెబ్బతినడమే కాకుండా,వాహనం అదుపు తప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఈ సందర్భంగా ఎస్సై చంద్రకుమార్ హెచ్చరించారు. అనంతరం పట్టుబడిన ట్రాక్టర్‌ను తదుపరి చర్యల నిమిత్తం సుల్తానాబాద్ తహశీల్దార్‌కు అప్పగించగా,నిబంధనలు ఉల్లంఘించినందుకు తహశీల్దార్ శ్రీ భషీరుద్దీన్ సదరు యజమానికి రూ. 5వేల జరిమానా విధించారు. ఎవరైనా ఇనుప చక్రాలతో ట్రాక్టర్లను రోడ్లపైకి తీసుకువస్తే జరిమానాలతో పాటు కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.

# రాజకీయ వైరం..సామాన్యురాలి బలి



పెద్దపల్లి,జనవరి 21:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ప్రజాస్వామ్యం ప్రసాదించిన ఓటు హక్కు ఆ వృద్ధురాలి పాలిట మృత్యుపాశమైంది. రెండు గ్రామాల్లో ఓటు ఉందన్న కారణంతో అందిన కోర్టు నోటీసులు ఆమెను తీవ్ర మనస్తాపానికి గురిచేశాయి. ఈ ఘటన పెద్దపల్లి జిల్లా రంగాపూర్ గ్రామంలో విషాదం నింపింది. స్థానికుల కథనం ప్రకారం,రంగాపూర్ గ్రామానికి చెందిన మునారి రాధమ్మ (62)కు తన సొంత గ్రామంలోనే కాకుండా,కమాన్?పూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో కూడా ఓటరుగా గుర్తింపు ఉంది. ఇటీవల జరిగిన రంగాపూర్ పంచాయతీ ఎన్నికల్లో ఓ అభ్యర్థి కేవలం ఒక్క ఓటు తేడాతో ఓడిపోయారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని,ప్రత్యర్థికి అనుకూలంగా అధికారులు వ్యవహరించారని ఆరోపిస్తూ సదరు అభ్యర్థి కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో రెండు చోట్లా ఓటు హక్కు కలిగి ఉన్న రాధమ్మతో పాటు మరికొందరికి కోర్టు నుంచి నోటీసులు అందాయి. 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు నోటీసులు రావడంతో రాధమ్మ తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. ఓటు వేసినందుకు తనను జైలుకు పంపుతారేమోనన్న భయం,కోర్టుల చుట్టూ తిరగాలన్న మనస్థాపంతో ఆమె మంగళవారం ఎస్సారెస్పీ కాలువలో దూకి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, మృతదేహంతో కేసు వేసిన అభ్యర్థి ఇంటి ముందు నిరసన తెలపడానికి ప్రయత్నించడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల రెండు చోట్ల ఓటు నమోదు కావడం, చివరికి ఒక అమాయక ప్రాణం బలికావడంపై గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సింగరేణి టెండర్లలో భారీ కుంభకోణం..!

## - డైవర్షన్ పాలిటిక్స్ కోసమే హరీష్‌రావుకు నోటీసులు
## - కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలి -మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్
## - ఆర్జీ-3 జీఎం కార్యాలయం ముందు బీఆర్ఎస్, టీబీజీకేఎస్ భారీ ధర్నా



పెద్దపల్లి,జనవరి21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిని అడ్డం పెట్టుకుని వేల కోట్ల కుంభకోణానికి పాల్పడుతోందని,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఈ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేసేలా కార్యాచరణ చేపట్టాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి టెండర్లలో సైట్ విజిట్ నిబంధన పేరుతో జరుగుతున్న అక్రమాలను నిరసిస్తూ టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డితో కలిసి ఆయన ఆర్జీ-3 జీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరంఅధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ ప్రభుత్వం టెండర్లను రద్దు చేసిందంటేనే అందులో పెద్ద ఎత్తున మోసం జరిగిందని నిర్ధారణ అయిందని,దీనిపై మళ్లీ విచారణలు జరపడం కాలయాపనేనని విమర్శించారు. టెండర్ల కుంభకోణం నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకే మాజీ మంత్రి హరీష్?రావుకు నోటీసులు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ శ్రేణులు ఇలాంటి నోటీసులకు భయపడరని,సంస్థను కాపాడుకోవడానికి ఉవ్వెత్తున ఎగిసిపడతారని స్పష్టం చేశారు. తెలంగాణకు పట్టిన చీడ పురుగు లాంటి తెలుగుదేశం పార్టీని మళ్లీ రాష్ట్రంలోకి తీసుకురావడానికి దావోస్ వేదికగా గురుశిష్యులు రేవంత్ రెడ్డి,చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని,యువత దీన్ని గమనిస్తోందని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి పిచ్చి కూతలు కూస్తే ఎవరూ భయపడరని, బీఆర్ఎస్ జెండాలను,గద్దెలను తాకడం ఎవరి తరంకాదని ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీలతో ప్రజలను, కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు సింగరేణి నిధులను దుబారా ఖర్చులకు వాడుకుంటోందని ఆరోపించారు. సైట్ విజిట్ పేరుతో దోపిడీకి పాల్పడితే ఉపేక్షించబోమని,టీబీజీకేఎస్ -బీఆర్ఎస్ సంయుక్తంగా పోరాడి సంస్థను కాపాడుకుంటాయని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. అనంతరం వినతిపత్రాన్ని జీఎంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, రామగుండం-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య,మొదటి గని విభాగపు గని కార్యదర్శి గిటకు శ్రీనివాస్,కార్యశాల విభాగపు గని కార్యదర్శి భోగం పూర్ణాకర్, కేంద్ర కమిటీ నాయకులు బోయినపల్లి శ్రీకాంతరావు,అల్లం తిరుపతి,సి.హెచ్. శ్రీనివాస్,ఇజ్జగిరి భూమయ్య, ఎం.శ్రీనివాస్, భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులు పూదరి సత్యనారాయణ గౌడ్,శంకేసి రవీందర్, మాదరబోయిన కుమార్ యాదవ్,వేగోళం శంకర్ గౌడ్,శంకర్ లాల్,కాపరబోయిన భాస్కర్, రచ్చపల్లి శ్రీనివాస్,యాకూబ్, దామర శ్రీనివాస్,రెండవ గని విభాగం కేంద్ర కమిటీ నాయకులు దేవ శ్రీనివాస్,పాశం శ్రీనివాస్ రెడ్డి,విభాగపు కమిటీ నాయకులు దాసరి మల్లేష్,గండి శ్రీనివాస్,గని కార్యదర్శి వేముల రవిశంకర్,సహాయ గని కార్యదర్శి వీరగోని సంతోష్ గౌడ్,విభాగపు మరియు గని కమిటీ నాయకులు వేగోళపు శ్రీనివాసన్,సుదాటి సుగుణాకర్ రావు, రవీందర్,పిడుగు సురేష్,పూజారి కిరణ్ కుమార్,మహేష్,బండి రాజేష్,మాలోత్ తిరుపతి,కొప్పుల సురేష్,వి.వి.గౌడ్,శాఖా కార్యదర్శి తిప్పారపు తేజ కుమార్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

## - కోరుట్ల సీఐ సురేష్ బాబు

మెట్ పల్లి;(కోరుట్ల) ప్రతినిధి జనవరి 21 (ప్రజాకలం) :జిల్లాలో నిర్వహిస్తున్న అలైవ్... అరైవ్ కార్యక్రమంలో బాగంగా కోరుట్ల లో రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల సీఐ బి సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతి వాహనదారు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. బుధవారం మోహన్ రావు పేట్, వెంకటాపూర్ ఎక్స్ రోడ్ వద్ద రోడ్డుపైన పోలీస్ స్టాపర్స్ ఏర్పాటు చేసి గ్రామస్తులకు రోడ్డు యాక్సిడెంట్లు జరగకుండా నివారించడంలో, పోలీసు వారి సలహాలు సూచనలు తప్పక పాటిస్తూ





పోలీసులకు సలహాలు, సూచనలు పాటించాలని అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై చిరంజీవి తదితరులు ఉన్నారు.

# వైరా శిక్షణ సబ్ రిజిస్ట్రార్‌గా బి మాధవ్

## 8 ఉద్యోగాలు సాధించిన మాధవ్ - గ్రూప్1 లో 36 వ ర్యాంక్



వైరా జనవరి 21(ప్రజాకలం న్యూస్)

గ్రూప్ 1 ఫలితాలలో 36వ ర్యాంక్ సాధించిన వరంగల్ కు చెందిన బి మాధవ్ మంగళవారం డిస్టిక్ రిజిస్టర్ శిక్షణలో భాగంగా వైరాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు శిక్షణ సబ్ రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ది మాధవ్ కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. వరంగల్ కు చెందిన బి మాధవ్ విద్యాభ్యాసం మొత్తం అక్కడే జరిగింది. ఎస్సార్ యూనివర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన మాధవ్ 2019లో సబ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం పొంది 2025 వరకు విధులు నిర్వహించారు. మాధవ తండ్రి పోస్ట్ మాన్ గా విధులు నిర్వహిస్తున్నారు .విద్యాభ్యాసంలో అత్యధిక మార్కులు సాధించుకుంటూ ర్యాంకులు సాధించిన మాధవ్ వరసగా 8 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. 2018లో విఆర?, గ్రూప్ ఫోర్ లో 37వ ర్యాంక్, సివిల్ ఎస్సై ,రైల్వే ఎస్సై, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ,అసిస్టెంట్ కమాండెంట్, రైల్వే ఇంజనీర్ ఇలా ఉద్యోగాలు వరుసగా సంపాదించిన మాధవ్ గ్రూప్ 1 లో 36వ ర్యాంకు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లా డిస్టిక్ రిజిస్ట్రార్ శిక్షణ లో భాగంగా వచ్చిన బి మాధవ్ వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు శిక్షణ సబ్ రిజిస్టర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ మాధవ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన అద్వేయమని అన్నారు.

# విత్తన బిల్లు రైతుల పాలిట మరణ శాసనం

## - పెరుగుతున్న వ్యవసాయ దిగుమతులతో సంక్షోభంలోకి సాగు రంగం
## - ఏఐకెఎస్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు రాజు క్షీర్ సాగర్, రావుల వెంకయ్య





ఖమ్మం జనవరి 21 (ప్రజాకలం న్యూస్)

కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన విత్తన బిల్లు 2025 రైతుల పాలిట మరణ శాసనమని అఖిల భారత కిసాన్ సభజాతీయ అధ్యక్ష, కార్యదర్శులు రాజు క్షీర్సాగర్, రావుల వెంకయ్య లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం రైతాంగ విధానాలను అవలంభిస్తుందని ఈ క్రమంలో వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్ శక్తులు ఆక్రమిస్తున్నాయని వారు తెలిపారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రావుల వెంకయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా ఉండే విత్తన బిల్లును, విద్యుత్ బిల్లును తీసుకు వచ్చిందని వీటిని ఏఐకెఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అదే సమయంలో ఇండో యుఎస్ వాణిజ్య ఒప్పందాలను సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. భారతదేశం వ్యవసాయ దిగుమతులను పెంచడంతో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రావుల వెంకయ్య తెలిపారు. గతంలో విదేశీ వ్యవసాయ దిగుమతులు కేవలం రూ.70వేల కోట్లు ఉంటే ఇప్పుడు రూ. 3లక్షల కోట్లకు పెరిగాయని వెంకయ్య తెలిపారు. విదేశీ దిగుమతుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రావడం లేదని -ఆయన తెలిపారు. కనీస మద్దతు ధర కోసం పోరాడుతున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని స్వామినాథన్ చెప్పినట్లుగా సి2ప్లస్ 50 శాతాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

దేశంలో రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అయినా ఈ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. జాతీయ అధ్యక్షులు రాజు క్షీర్సాగర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక, రైతాంగ -వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని దీనిని నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఆయన తెలిపారు. -జనవరి మూడు, నాలుగు తేదీలలో నాగపూర్లో జరిగిన జాతీయ సమితి సమావేశాల్లో రైతాంగ సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ పరిరక్షణకు బహుముఖ ఆందోళనలు చేయాలని నిర్ణయించినట్లు క్షీర్సాగర్ తెలిపారు. మోన్స్ శాంటో, బోల్ గార్డ్ తదితర విత్తన సంస్థలు -రైతులను మోసం చేస్తున్నాయని అయినా మోడీ ప్రభుత్వం విత్తన సంస్థలకు మద్దతుగా నిలుస్తుందన్నారు. సిసిఐ, నాఫెడ్ లాంటి సంస్థలను -రంగంలోకి దింపి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలన్నారు.

## చేగొమ్మ జెడ్పీహెచ్ఎస్ కీర్తి: మండల సోషల్ టాలెంట్ టెస్ట్?లో స్నేహ, జోషితకు జిల్లా స్థాయి అవకాశం



పాలేరు జనవరి 21(ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి మండల కేంద్రంలోని మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ నందు ఇంగ్లీష్ మీడియం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగొమ్మ 10వ తరగతి విద్యార్థినిలు కే స్నేహ ప్రథమ స్థానంలో టి .జోషిత ద్వితీయ స్థానంలో నిలిచి,ఫిబ్రవరి రెండో తారీఖున జరగబోయే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపిక అయినారు. ప్రథమ, ద్వితీయ రెండు స్థానాలు సాధించిన విద్యార్థులను జడ్పీహెచ్ చేగొమ్మ సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు వి. శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు టి. రాధాకృష్ణ, ఇతర ఉపాధ్యాయులు, అభినందించారు.

## జీళ్ళచెరువు హైస్కూల్‌లో సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభించిన భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పాలేరు జనవరి 21( ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల పరిధిలోనే బుధవారం గ్రామంలోని జీళ్ళచెరువు హైస్కూల్‌లో ఘనంగా ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ప్రత్యేకంగా ఆహ్వానించి, పోటీలకు శుభాకాంక్షలు తెలిపారు.కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పోటీలను ఔపచారికంగా ప్రారంభించారు. ఎంపీవో రాజారావు , సర్పంచ్ వెంకటరమణ నాగేశ్వరరావు , కార్యదర్శి రాజేష్ , హైస్కూల్ హెడ్?మాస్టర్ శ్రీనివాస్, ప్రధాన గవర్నర్లుగా హాజరయ్యారు.హాజరైన వార్డు సభ్యులు పెంద్ర అంజయ్య , ఐతగాని నవీన్ , గోపి రవి , మండవ వీరబాబు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. విద్యార్థులు, గ్రామస్థులు భారీ సంఖ్యలో హాజరై, క్రీడా ఆత్మకథను ప్రదర్శించారు.ఈ పోటీలు గ్రామంలోని విద్యార్థుల శారీరక ఆరోగ్యం, క్రీడా పట్ల ఆసక్తిని పెంచడానికి ఉపయోగపడతాయని ఆయా నాయకులు చెప్పారు. వివిధ క్రీడలు జరిగి, విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారని తెలిపారు.

## ఆధ్యశ్రీ ప్రొడక్షన్ "స్మరణ్ మూవీ" పోస్టల్ రిలీజ్



ఖమ్మం జనవరి 21 (ప్రజా కలం న్యూస్)

ఖమ్మం స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆద్యశ్రీ ప్రొడక్షన్ చిన్నారి ఆద్యచేతుల మీదుగా , మూవీ ప్రొడ్యూసర్ ఉపేందర్ యర్రగడ్డ , డైరెక్టర్ మిల్కీ మహేష్ , డి ఓ పి వెంకట ప్రవీణ్ ఆధ్వర్యంలో స్మరణ్ మూవీ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో యూనిక్ థియేటర్ స్టూడెంట్స్ , టెడ్డి ఈవెంట్ మేనేజ్మెంట్ , ఈ మూవీలో నటించిన నటీనటులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మిల్కీ మహేష్ మాట్లాడుతూ ఈ కథను ప్రేక్షకులు మెచ్చే విధంగా కామెడీ , ఎమోషన్ , యాక్షన్ అన్ని జోనర్స్ తో రూపొందించినట్లు తెలియచేశారు . ప్రొడ్యూసర్ ఉపేందర్ యర్రగడ్డ మాట్లాడుతూ ఈ సినిమాను కొత్త కోణంలో ప్రేక్షక ఆదరణ పొందే విధంగా రూపొందించడంలో చాలా కష్టపడ్డామని , అందుకు సహకరించిన టెక్నీషియన్స్ , నటీనటులు ధన్యవాదాలు తెలియజేశారు . ఈ సినిమాను త్వరలో రిలీజ్ చేయనున్నట్లు డైరెక్టర్ మహేష్ తెలుపగా , ప్రేక్షక దేవుళ్ళందరూ ఆదరించి , ఆశీర్వదించాలని కోరారు .

## పాము కాటుతో చేరిన రోగిని కాపాడిన వరంగల్ మెడికవర్ వైద్యులు

హనుమకొండ జనవరి 21 ప్రజా కలం ప్రతినిధి వరంగల్ మెడికవర్ హాస్పిటల్ లో పాము కాటు కారణంగా అత్యంత ప్రాణాపాయ స్థితిలో చేరిన ఒక రోగిని వైద్యులు సకాలంలో చికిత్స అందించి విజయవంతంగా కోలుకునేలా చేశారు.కుడి పాదానికి పాము కాటు కావడంతో రోగి తీవ్రమైన నొప్పి,వాపు, హీమోటాక్సిక్ ఎన్వెనోమేషన్ లక్షణాలతో పాటు కుడి కాళ్లలో సెల్యూలైటిస్ సమస్యతో ఆసుపత్రికి చేరుకున్నారు.పరిస్థితి మరింత తీవ్రమవుతూ,పేషెంట్‌కు మూత్రం రక్తంగా మారడం (హీమాచ్యూరియా)తో పాటు కిడ్నీలు మరియు లివర్‌పై తీవ్ర ప్రభావం పడినట్లు వైద్య పరీక్షల్లో వెల్లడైందనీ రోగి పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే ఆయనను సమగ్రంగా పరిశీలించి అత్యవసర చికిత్స అందించారు.వైద్య బృందం తక్షణమే యాంటీ-స్నేక్ వెనమ్ చికిత్స అందించడంతో పాటు శిరోజన్య ద్రవాలు,యాంటీ బయోటిక్స్, అవయవాలను రక్షించే సహాయక చికిత్సలు అందించారు.కిడ్నీ మరియు లివర్ ఫంక్షన్లను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ,అవసరమైన అన్ని అధునాతన సదుపాయాలతో చికిత్స కొనసాగించారు.మెడికవర్ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్న అన్ని అత్యాధునిక వైద్య సౌకర్యాలు మరియు బహుశాఖల నిపుణుల సమిష్టి (టీమ్ ఆఫ్ కన్సల్టెంట్స్) సమన్వయంతో చేసిన చికిత్స వల్ల రోగి చికిత్సకు మంచి స్పందన చూపించారు.ఆరోగ్య పరిస్థితి క్రమంగా మెరుగుపడటంతో రోగిని డిశ్చార్జ్ చేశారు.ఈ సంఘటన పాము కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా వెంటనే వైద్య చికిత్స పొందడం ఎంత కీలకమో మరోసారి స్పష్టం చేశారు.అలాగే వరంగల్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు మెడికవర్ హాస్పిటల్ అందిస్తున్న సకాలిక,నిపుణుల ఆధారిత, ప్రాణాలను కాపాడే అత్యవసర వైద్య సేవలకు ఇది మరో బలమైన నిదర్శనంగా నిలుస్తోంది.

# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

### - రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని

### - మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్

ఖమ్మం, జనవరి 21( ప్రజా కలం న్యూస్)

పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.

మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద చురుగ్గా ఉండే భద్రత సిబ్బంది నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు.

ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలక్టోరోల్ కు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కారం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో ఖమ్మం కార్పొరేషన్ మినహా 5 మునిసిపాలిటీలు ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి లలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టి- పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.



మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి 5 మునిసిపాలిటీల పరిధిలో 241 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 55 మంది ఆర? లు, 55 మంది ఏఆర? లు, 291 మంది పీవో లు, 948 ఓపిఓ లను సిద్ధం చేశామన్నారు . 26 మంది జోనల్ అధికారులు, 10 ఎఫ?స్టి, 10 ఎస?స్టి టీములు ఏర్పాటుచేశామన్నారు. 580 బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం చేసినట్లు, 25 సెన్సిటివ్, 32 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు చేసి, అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

5 పట్టణాలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గుర్తించామని అన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులకు మునిసిపల్ ఎన్నికల సంసిద్ధతపై దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా క్రీడలు, యువజన అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్ కుమార్, నర్సింహ, రామచందర్ రావు, గురులింగం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతకు పకడ్బందీ చర్యలు

### విద్యాసంస్థలు పిల్లల భద్రతకు అన్ని భద్రతా ప్రమాణాలు పాటించాలి - సాంకేతిక లోపాలు ఉన్న ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేని బస్సులను అనుమతించవద్దు

### రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణాశాఖ అధికారులు చేపడుతున్న చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, జనవరి 21( ప్రజా కలం న్యూస్ )

విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని, విద్యాసంస్థలు రవాణా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా చేపడుతున్న చర్యలపై రవాణా శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, జాతీయ రోడ్డు భద్రతా మాసం-2026లో భాగంగా, రవాణా శాఖ హన్మకొండ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ జి. సురేష్ రెడ్డి, రవాణాశాఖ కమిషనరేట్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ అఫ్రిన్ సిద్ధిఖీ లు కలెక్టర్ కు రోడ్డు భద్రతా కార్యక్రమాలపై వివరాలు కలెక్టర్ కు సమర్పించారు.

ఇటీవల పెనుబల్లిలో జరిగిన పాఠశాల బస్సు ప్రమాదం నేపథ్యంలో, జిల్లాలోని అన్ని విద్యాసంస్థల బస్సులు తప్పనిసరిగా రీ-ఇన్‌స్పెక్షన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొత్తం 764 విద్యాసంస్థల బస్సుల రీ-ఇన్‌స్పెక్షన్ చేపట్టామని, సత్తుపల్లి యూనిట్ కార్యాలయం పరిధిలో 153 బస్సులకు గాను 146 బస్సుల రీ-ఇన్‌స్పెక్షన్ పూర్తి చేశామని, వైరా యూనిట్ కార్యాలయం పరిధిలో 135 బస్సుల్లో 133 బస్సుల తనిఖీలు పూర్తి కాగా, ఒక బస్సు మరమ్మతుల కారణంగా పెండింగ్‌లో ఉందని తెలిపారు. ఖమ్మం పరిధిలో 484 బస్సుల్లో 320 బస్సుల రీ-ఇన్‌స్పెక్షన్ పూర్తయినట్లు, మిగిలిన 120 బస్సుల పరిశీలనను త్వరలో పూర్తిచేయనున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. కొన్ని బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకపోవడం, ఇంజిన్ సమస్యలు, వాహన వినియోగంలో లేనివిగా గుర్తించడంతో సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, పిల్లల ప్రాణ భద్రత అత్యంత ముఖ్యమైనది, విద్యాసంస్థల బస్సులు రోడ్డు భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రవాణా శాఖ ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లను కొనసాగిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల జరిగిన పాఠశాల బస్సు ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని, ఖమ్మం జిల్లాలోని అన్ని విద్యాసంస్థల బస్సులపై ప్రత్యేక రీ-ఇన్‌స్పెక్షన్ చేపట్టామని అన్నారు. లోపాలు గుర్తించిన వాహన యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసి, లోపాలు సరిచేసే వరకు బస్సులను అనుమతించమని తెలిపారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని,విద్యాసంస్థల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత విషయంలో జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లను కొనసాగిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆకస్మిక తనిఖీలు చేపట్టి, నిబంధనల ఉల్లంఘనలకు కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి జగదీష్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, అధికారులు, తదితరులు వున్నారు.

# వరద బాధితుల ఉసురుపోసుకుంటున్న ప్రభుత్వం

### ఎంసీపీఐ(యు) నగర కార్యదర్శి మాలోత్ సాగర్ - నగర సమస్యలపై ఎంసీపీఐ(యు) ధర్నా

వరంగల్ జనవరి 21ప్రజాకలం జిల్లాప్రతినిధి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎంసీపీఐ(యు) వరంగల్ నగర కమిటీ బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించింది.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి అధ్యక్షతన జరిగిన ఈ ఆందోళనలో వరంగల్ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత 15 రోజులుగా నగరంలోని పలు వార్డులలో ఎంసీపీఐ(యు)బృందాలు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించగా,నగరవాసులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ముఖ్యంగా ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ కారణంగా అనేక కుటుంబాలు ముంపునకు గురై సర్వస్వం కోల్పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.నష్టపోయిన బాధితులకు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ,ప్రభుత్వం ఇప్పటి వరకు పైసా కూడా అందించకుండా మొద్దు నిద్ర పోతోందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 27 నెలలు గడుస్తున్నా ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు ఊసే లేదని ధ్వజమెత్తారు.నగరంలో పెరుగుతున్న కుక్కలు,కోతుల బెడద వల్ల ప్రజలు భయాందోళనతో గడుపుతున్నారని, మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని,అంతర్గత రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కోరారు.ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని,ధూపకుంటలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే పేదలకు పంచాలని స్పష్టం చేశారు.ఈ సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) నాయకులు నర్రా ప్రతాప్,ఎగ్గని మల్లికార్జున్,మాలోత్ ప్రత్యూష,జిల్లా కమిటీ సభ్యులు ఏ.నరసయ్య, ఎం.ప్రభాకర్,కనకం సంధ్య, వివిధ ఏరియా కార్యదర్శులు సుంచు జగదీష్,ఐతమ్ నగేష్,గనపాక ఓదెల్, పెరుమల్ల గోవర్ధన్,ఎండి మహబూబ్ బాషా,శాఖ కార్యదర్శులు పూలమ్మ,ఆశాబేగం, రాజల్ల,లలిత, నాయకులుప్రశాంత్, యాకయ్య,రాజు, మానస,లక్ష్మి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో మానసిక-శారీరక బలం పెంచేలా 'స్ఫూర్తి' కార్యక్రమం

### - సంగెం జెడ్పీ హైస్కూల్‌లో అవగాహన సదస్సు

జనవరి 21 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/సంగెం)

కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సంగెం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో నేడు 'స్ఫూర్తి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.



సాంబశివరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు భారతదేశ భావి పౌరులని, శారీరక-మానసిక ఆరోగ్యం, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక అవగాహన, పౌష్టికాహారం వంటి అంశాలను అలవర్చుకుంటే మంచి పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. స్వీయ అవగాహన, నైపుణ్యాల అభివృద్ధి, తోటి వారిపై సానుభూతి, సమస్యలను పరిష్కరించే దిశగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం అవసరమని సూచించారు.డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో ప్రభావిత వ్యక్తులు, ఇతిహాసాల నుంచి స్ఫూర్తి పొంది తమ భవిష్యత్తుకు సరైన లక్ష్యాలు నిర్దేశించుకోవాలని కోరారు. ఈ వయసులోనే కుటుంబం, దేశం పట్ల బాధ్యతలను గుర్తించి ముందుకు సాగాలని తెలిపారు.మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ భరత్ మాట్లాడుతూ విద్యార్థులు సమస్యలను సాధారణంగా ఎదుర్కోవాలని, మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ప్రతి సమస్యకు పరిష్కార మార్గాన్ని అన్వేషించాలని సూచించారు. పరీక్షలు, వ్యక్తిగత సమస్యల విషయంలో సంక్షిప్తమైన ఆలోచనతో కాకుండా ఆరోగ్యకరమైన దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితుల సలహాలు తీసుకుంటూ సమాజంలో గౌరవంగా జీవించాలని సూచించారు. టెలిమానస్ కార్యక్రమం ద్వారా 14416 నంబర్‌కు సంప్రదిస్తే మానసిక కౌన్సిలింగ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ నవీన్, మానసిక వైద్య నిపుణులు, డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారి, సీసీ నాగరాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కలం క్యాలెండర్ ను ఆవిష్కరించిన హనుమకొండ ఎంవీఐలు



హనుమకొండ జనవరి 21 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ చింతగట్టు ఆర్ టి ఏ ఆఫీసులో ప్రజా కలం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎం వి ఐ లు వేణుగోపాల్, రమేష్ ,రాథోడ్ కిషోర్..

## ప్రజా కలం క్యాలెండర్ ను ఆవిష్కరించిన డాక్టర్ శ్రీనివాస్ వర్మ



హనుమకొండ జనవరి 20 ప్రజా కలం ప్రతినిధి హనుమకొండ ములుగు రోడ్డులోని వర్మ చెస్ట్ హాస్పిటల్ లో ప్రజా కలం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రముఖ ఛాతి వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ వర్మ ఆవిష్కరించారు.

## ప్రజా కలం క్యాలెండర్ ను ఆవిష్కరించిన డాక్టర్ కాళీ ప్రసాద్ రావు



హనుమకొండ జనవరి 20 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ ములుగు రోడ్డు గార్డియన్ హాస్పిటల్ లో ప్రజా కలం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే ప్రముఖ వైద్యులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ

### - బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన ప్రజాప్రతినిధి



జనవరి 21 – ప్రజాకలం ప్రతినిధి (వరంగల్ / వర్ధన్నపేట)

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ హసన్పర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గౌరిశెట్టి సత్యనారాయణ తల్లి గౌరిశెట్టి కనకలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కే.ఆర్. నాగరాజు మంగళవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, కుటుంబానికి ధైర్యం చెప్పారు. అనంతరం 65వ డివిజన్ నిపూర్ నగర్ తండాకు చెందిన భూక్యా భీమా నాయక్ తండ్రి భూక్యా రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే నాగరాజు పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ పెంపొందించాలి

### - వర్ధన్నపేట తహసీల్దార్ విజయసాగర్

జనవరి 21, ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్/వర్ధన్నపేట)

జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్యశారద ఆదేశాల మేరకు బుధవారం వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'స్ఫూర్తి' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట తహసీల్దార్ విజయసాగర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ చూపాలని సూచించారు. తోటి విద్యార్థులతో సహోదర భావం పెంపొందించుకుంటూ, ప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని ఒక అందమైన పుస్తకంలా తీర్చిదిద్దుకోవాలన్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమని, ఈ సమయంలో అలవడే వినయం, విధేయతలు భవిష్యత్?ను నిర్దేశిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్?సీసీ ఆఫీసర్ నిమ్మ మనుజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు కుసుమ కుమార స్వామి, లలిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలల్లో ఎంతో మంది యువతను కోల్పోతున్నాం

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్

హనుమకొండ జనవరి 21 ప్రజా కలం ప్రతినిధి

నిర్లక్ష్యంగా కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాల్లో ఎంతో భవిష్యత్తు వున్న యువతను కోల్పోతున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు. రహదారి ప్రమాదాల నివారణకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ / అలైవ్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో భీమారంలోని స్కిల్ స్టోక్ పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు వర్ధన్నపేట శాసనసభ్యుడు కె.ఆర్. నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో సీపీ వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో జరిగే హత్యలతో పోలిస్తే రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య అధికమని.గత ఏడాది తెలంగాణలో 7,500 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని,వాహనదారుడు నిర్లక్ష్యంగా వాహనం నడపడం ద్వారా తనతో పాటు ఇతరులలు కూడా మృత్యువాత పడుతున్నారని. ఇటీవల కాలంలో మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాల సంఖ్య అధికమని. ఈ ప్రమాదాల తగ్గించాలంటే ప్రతి వాహనాలు నాడు క్రమశిక్షణతో వాహనం నడపాలని, ముఖ్యంగా ట్రాఫిక్ రూల్స్ ను అనుసరిస్తూ వాహనం నడపడం ద్వారా, తమ గమ్య స్థానాలకు క్షేమంగా చేరుకుంటారని. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే వాహనం ఎవరు నడిపిన, చివరికి పోలీసులైన చర్యలు తప్పవని,ప్రతి వాహ దారుడు తన కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని నిర్లక్ష్యంగా వాహనం నడపొద్దని, అదేవిధంగా మీడియా ప్రతినిధులు సైతం తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అలాగే ద్విచక్ర వాహనం నాటి ఒక్కరు హెల్మెట్ ధరించాల్సి ఉంటుందని. జీవితం చాలా విలువైందని, పోలీస్ కమిషనర్



వాహనదారులకు సూచించారు.

వర్ధన్నపేట శాసనసభ సభ్యులు కె. ఆర్ నాగరాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలను చేపట్టడం జరుగుతోందని, ఇందులో భాగంగానే రహదారి ప్రమాదాల నివారణకై ఆరైవ్, అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడబడుతోందని. ముఖ్యంగా తమ తల్లిదండ్రులు ట్రాఫిక్ నిబంధనకు పాటించాల్సిందిగా పిల్లలు తల్లిదండ్రులకు కోరాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం మత్తుపదార్థాలపై కూడా కఠినంగా అంచివేత ధోరణి ప్రదర్శిస్తుందని, దయచేసి యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని శాసనసభ్యులు తెలియజేశారు.ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో రూపొందించిన ఆరైవ్–అలైవ్ ప్రచార పోస్టర్లను అధికారులు ఆవిష్కరించి, రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం తమ వంతు సహకారాన్ని అందిస్తామంటూ విద్యార్థులతో ట్రాఫిక్ పోలీస్ అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీ సత్యనారాయణ, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, సుజాత, వెంకన్న, శ్రీనివాస్, కేయుసి ఇన్స్ స్పెక్టర్ రవి కుమార్,స్కిల్ స్టోక్ పాఠశాల డైరెక్టర్ అనుప్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నువ్వు ఏ పార్టీలో ఉన్నావో నీకే తెలియదు

జగిత్యాల : కాంగ్రెస్ బీ ఫామ్స్ ఇవ్వడానికి ఎమ్మెల్యే ఎవరు? కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సహించబోమని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఫైరయ్యారు.. సోమవారం జగిత్యాల పట్టణంలోని ఎల్ ఎల్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ అభిమానులు, మిత్రుల కలయిక సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అసలు ఏ పార్టీలో ఉన్నాడో తెలియదని,రాజ్యాంగ నిబంధనలు.. నైతిక విలువల గురించి ఏ పార్టీలో ఉన్న డో తెలియని వ్యక్తి మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందన్నారు.అభివృద్ధి కోసం సీఎం లను కలవడం సహజమేనని తాను కూడా గతంలో ప్రతిపక్ష పార్టీలో ఉండి అభివృద్ధి విషయంలో అప్పటి సీఎం కావాల్సినట్లు జీవన్ రెడ్డి గుర్తు చేశారు. ప్రజా సంక్షేమ పథకాలకు, ప్రతి పక్షాలు స్వాగతించడం పరిపాటి అని ఎమ్మెల్యేగా అధికార పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు మద్దతిస్తే స్వాగతిస్తామని పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సహించబోమని హెచ్చరించారు.

# రైతులకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్



హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వస్తోంది. దీనిలో భాగంగానే రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పథకాన్ని కొనసాగిస్తుండగా.. ఇటీవల సబ్సిడీపై యంత్రాలను కొనుగోలు చేసే విధంగా మరో పథకాన్ని ప్రారంభించారు. దీని ద్వారా వ్యవసాయ యంత్రాలను సబ్సిడీపై కొనుగోలు చేసేందుకు వీలు ఉంటుంది. తాజాగా మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ మండల వ్యవసాయ శాఖ ద్వారా పలు యంత్రాలను సబ్సిడీలో విక్రయించేందుకు దరఖాస్తులను ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం యాంత్రీకరణ పథకాన్ని ముమ్మరంగా అమలు చేస్తోంది. సాగు పనుల్లో కూలీల కొరతను అధిగమించడంతో పాటు.. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పనులు పూర్తి చేసేందుకు వీలుగా రైతులకు భారీ సబ్సిడీలను అందిస్తోంది. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ మండల వ్యవసాయ శాఖ ద్వారా అర్హులైన రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలను పంపిణీ చేయనున్నారు. ప్రస్తుత విడతలో ప్రభుత్వం ప్రధానంగా రోటోవేటర్లు, స్ప్రేయర్లపై సబ్సిడీని ప్రకటిస్తోంది. రైతులపై ఆర్థిక భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతో వీటిపై రాయితీలు కల్పిస్తున్నారు. రోటోవేటర్.. పొలం దున్నడానికి ఉపయోగపడే రోటోవేటర్ కొనుగోలుపై 50,000 రూపాయల వరకు సబ్సిడీని ప్రభుత్వం అందిస్తోంది. దీనిపై దాదాపు 50 శాతం వరకు రాయితీ కల్పిస్తారు. పురుగుల మందుల పిచికారీ కోసం ఉపయోగించే ఆధునిక హోండా కంపెనీ స్ప్రేయర్లపై 10,000 రూపాయల రాయితీ లభిస్తుంది. ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందాలనుకునే రైతులు కొన్ని నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. ముఖ్యంగా సాగు భూమి కనీసం ఒక ఎకరం అంతకంటే ఎక్కువ కలిగి ఉండాలి. రోటోవేటర్ కోసం దరఖాస్తు చేసే రైతులకు సొంతంగా ట్రాక్టర్ ఉండాలి. ఆ ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రం తప్పనిసరిగా రైతు పేరు మీద లేదా భార్య/భర్త పేరు మీద ఉండాలి. ట్రాక్టర్ ఆర్సీ కేవలం వ్యవసాయ అవసరాల కోసం మాత్రమే నమోదై ఉండాలి. కమర్షియల్ లేదా రవాణా విభాగంలో నమోదైన ట్రాక్టర్లకు ఈ రాయితీ వర్తించదు. ఆసక్తి గల రైతులు నిర్ణీత గడువులోగా పత్రాలను మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. పట్టాదారు భూమి పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (రోటోవేటర్ దరఖాస్తుదారులకు మాత్రమే), బ్యాంక్ ఖాతా వివరాలతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కొల్లాపూర్ మండల పరిధిలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్ కోరారుదరఖాస్తులు సమర్పించడానికి జనవరి 24వ తేదీని గడువుగా నిర్ణయించారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోరు కాబట్టి.. రైతులు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పథకం ద్వారా సాగు ఖర్చులు తగ్గి, దిగుబడి పెరిగే అవకాశం ఉంటుందని వ్యవసాయ శాఖ పేర్కొంటోంది. భవిష్యత్తులో మరిన్ని పరికరాలను కూడా ఈ రాయితీ జాబితాలో చేర్చే యోచనలో ప్రభుత్వం ఉంది.

# ఎగుమతుల స్థాయికి రక్షణ రంగం

న్యూఢిల్లీ : భారతదేశం యుద్ధాల్లో మందుగుండుల కొరతను ఎదుర్కొన్న అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని, ఇప్పుడు స్వయం సమృద్ధి వైపు గబగబా దూసుకుపోతోంది. కార్గిల్, 1962, 1965 వంటి సంఘటనలు విదేశాలపై ఆధారపడడం మన లోపాలను బయటపెట్టాయి. ఇప్పటికే గణనీయ పురోగతి సాధించిన ఈ మార్పు దేశ భద్రతను బలోపేతం చేస్తోంది1999లో కార్గిల్ యుద్ధంలో ఆర్టిలరీ షెల్స్ కొరత ఇజ్రాయెల్, సౌత్ ఆఫ్రికా సహాయాన్ని అవసరం చేసింది. ఇజ్రాయెల్ 160 ఎంఎం షెల్స్ సరఫరా చేసింది, సౌత్ ఆఫ్రికా మూడు నెలల పోరాటానికి సహకారం అందించింది. 1962 చైనా యుద్ధంలో అమెరికా సహాయం లేకపోతే పరిస్థితి మరింత తీవ్రమవుతే అని నిపుణులు అంచనా. 1965 యుద్ధంలో ప్రధాని లాల్‌బహాదూర్ శాస్త్రి సైన్యాధినేత జేఎన్ చౌదరిని ప్రశ్నించగా, 15 రోజుల సామగ్రి మాత్రమే ఉందని తెలిపారు. ఇది తాష్కెంట్ ఒప్పందానికి దారితీసింది. 200 రకాల మందుగుండులకు విదేశీ మార్గాలపైనే ఆధారపడటం దీర్ఘకాలిక ఇబ్బందులకు కారణమైంది. 2024 జాతీయ రక్షణ విధానం స్వదేశీ ఉత్పత్తిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాలు దీనికి బలం చేకూర్చాయి. 2024?25లో 1.54 లక్షల కోట్ల రూపాయల విలువైన ఆయుధ సామగ్రి ఉత్పాదకం చేశాం, 2029కి 3 లక్షల కోట్లకు పెంచాలని లక్ష్యం. 159 పరికరాల ఉత్పత్తిలో 90 శాతం స్వయం సమృద్ధి సాధించాం. ఏకే?47 తూటాల కోసం ఇటీవల అమేథీలో కర్మాగారం ప్రారంభించాం. ఇది కార్గిల్ లాంటి సందర్భాల్లో విదేశీ సహాయాల అవసరాన్ని తొలగిస్తుంది. 2014లో 640 కోట్ల రూపాయల ఎగుమతుల నుంచి గతేడాది 23,622 కోట్లకు చేరాం, 34 శాతం వృద్ధి సాధించాం. బ్రహ్మోస్, మిస్సైల్స్, రక్షణ వ్యవస్థలు సహా 10 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు విదేశాలకు సరఫరా అవుతున్నాయి. ఈ పురోగతి దేశ ఆర్థిక, కాగార్థిక బలాన్ని పెంచుతోంది. దీర్ఘయుద్ధాల్లో కూడా స్వయం సమృద్ధితో ధైర్యం కలుగుతుంది. ఆత్మనిర్భరత విదేశీ ఆధారాలను తగ్గించి, రక్షణ రంగాన్ని గ్లోబల్ గేమ్ చేంజర్‌గా మార్చింది. పదేళ్లలో మరింత అధునాతన సాంకేతికతలు, ఎగుమతులు దేశ భద్రతను అద్భుతంగా బలపరుస్తాయి. ఇది యుద్ధాల చరిత్రను మార్చే మైలురాయి.

# కట్టెల గొడవలో తల్లి బలి

## -పెరుమాండ్లగూడెంలో రాయి తాకి వృద్ధురాలి మృతి

జనవరి 21ప్రజాకలం ప్రతినిది: (హన్మకొండ/ఐనవోలు)

హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పెరుమాండ్లగూడెం గ్రామంలో కుటుంబ కలహం ప్రాణాలు తీసింది. పొయ్యి కట్టెల విషయమై జరిగిన గొడవలో విసిరిన రాయి తాకి వృద్ధురాలు మృతి చెందిన ఘటన గ్రామాన్ని విషాదంలో ముంచింది. ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. కత్తుల ఐలమ్మ (భర్త: దివంగత చేరాలు) కుటుంబంలో పొయ్యి కట్టెల విషయమై మనవడు కత్తుల బన్నీ, ఆమె చిన్న కుమారుడు కత్తుల కొమురయ్యా మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఆగ్రహంతో కత్తుల బన్నీ పక్కనే ఉన్న రాయిని విసిరాడు. అది ఎదురుగా ఉన్న కత్తుల ఐలయ్యను లక్ష్యంగా చేసుకున్నప్పటికీ, అనుకోకుండా పక్కనే ఉన్న కత్తుల ఐలమ్మ డొక్కలో బలంగా తగిలింది. రాయి తాకడంతో ఆమె అక్కడికక్కడే స్పృహ కోల్పోయింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటనపై కత్తుల బన్నీపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కుటుంబ కలహమే ఈ దారుణానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

# అణగారిన వర్గాలకు కాంగ్రెస్ వ్యతిరేకమే

## ఎమ్మెల్యే పూల్ సింగ్ మాటలే నిదర్శనం

జగిత్యాల : అణగారిన వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి వ్యతిరేకమని, మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే పూల్ సింగ్ బరయ్య బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలే నిదర్శనమని బిజెపి జిల్లా నాయకులు రాగిల్ల సత్యనారాయణ, కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి, మ్రరి పెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ ఆదివాసి కులాలలో అందగత్తెలు ఉండరని, అయినా వారిపై లైంగిక దాడులు జరుగుతున్నాయన్నారు. వారితో సంభోగం జరిపితే తీర్థయాత్రలకు వెళ్లొచ్చినంత పుణ్యం దక్కుతుందని మాట్లాడడం అణగారిన వర్గాలను అవమానించడమే నన్నారు. లైంగిక దాడి చేస్తే పుణ్యం దక్కుతుందని పురాణాల్లో రాసిఉందని కాబట్టి తీర్థయాత్రకు వెళ్లలేని వారు అందుకు ప్రత్యామ్నాయంగా ఎస్సీ, ఎస్టీ ,బీసీ మహిళలపై లైంగిక దాడులు చేస్తున్నారని వ్యాఖ్యానించడం యావత్ మహిళా లోకానికే అవమానకరమని మండి పడ్డారు. స్త్రీని దేవత రూపంలో చూసే భారతదేశంలో ఇలాంటి దుర్మార్గులు ఉండడం సిగ్గు చేటని ఇలాంటి ఎమ్మెల్యే పూల్ సింగ్ లను బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా అసలు మహిళల అనుమతి లేనిదే మానభంగాలు జరగవని అత్యాచారం జరిగే సమయంలో మహిళలు కూడా అందుకు సహకరిస్తున్నారని చేసిన వ్యాఖ్యలు కోట్లాది మహిళల హృదయాలను గాయపరిచాయని ఆవేదన వ్యక్తం చేశారు. వస్త్రధారణవిషయంలో నటి అనసూయ చేసిన వ్యాఖ్యలకు మద్దతు తెలిపిన మహిళా సంఘాలు, మహిళా కమిషన్, దళిత సంఘాలు, క్యాండిల్ ర్యాలీలు చేసేవాళ్లు తుక్డే తుక్డే గ్యాంగుల నోర్లు ఎందుకు మూతపడ్డాయని వీరంతా ఎమ్మెల్యే పూల్ సింగ్ విషయంలో ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేముల రోహిత్ దళితుడని అతనికి జరిగిన కుల వివక్ష పై చట్టం తీసుకువస్తావన్న ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలను కించపరిచేలా సొంత పార్టీ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే పూల్ సింగ్ శాసనసభ సభ్యత్వాన్ని వెంటనే రద్దుచేసి కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసిఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేసి జైలుకు పంపించి సత్వర విచారణ జరిపించి శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో మాజీ కౌన్సిలర్ కాయితీ శంకర్, పట్టణ నాయకులు రాపర్తి రాజ్ కుమార్, బైరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన కలెక్టర్

సిద్దిపేట : జిల్లా కలెక్టర్ కె. హైమావతి గజ్వేల్ పట్టణంలోని మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఏఎంసి ఛైర్మన్ నరేందర్, పిడి మెప్మా హనుమంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలకిషన్, తహసిల్దార్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. నేను కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మహిళలందరినీ గజ్వేల్ ఐ ఓ సి లో అనేక సార్లు కలవడం జరిగింది. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు అన్నియు మహిళా ప్రాధాన్యమే మొదటిది. గజ్వేల్ నియోజకవర్గం వారిగా 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని జిల్లా మొత్తంలో 12500 ఇండ్లు మంజూరు జరిగిందని అందులో 90 శాతం గ్రౌండింగ్ చేశారని 80 శాతం మందికి ఆయా స్థాయిలో డబ్బులు కూడా వారి అకౌంట్లలో ప్రభుత్వం జమ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియ తో పాటు పాత కార్డులలో సభ్యులను చేర్చడం జరిగింది. పేద వారి నాణ్యమైన ఆహారం అందించడం కోసం రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో రైతు భరోసా కింద 390 కోట్ల రైతుల ఖాతాలో జమ చేశారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు గృహాలకు ఉచిత కరెంట్ ఇవ్వడం జరుగుతుంది. వడ్డీలేని రుణాలు గజ్వేల్ అర్బన్ లో 1 కోటి 28 లక్షల ఆయా గ్రూపులకు అందజేయడం జరిగింది. ఇందిరమ్మ చీరలు పంపిణీ పట్టణంలో చేయడం 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరకు హర్షులే గ్రూపులో ఉన్నవారికి మాత్రమే ఇస్తారనే అపోహ వద్దని తెలిపారు. మీ వార్డుల వారీగా అర్హత గల ప్రతి మహిళలకు అధికారులు చీరల పంపిణీ లో చేస్తారని వార్డు మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.

# ప్రభుత్వ బడుల బలోపేతానికి టీచర్ల కృషి చేయాలి

## - కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ

జగిత్యాల : రాష్ట్రం లోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులనీదరూ నిర్విరామ కృషి చేయాల్సి ఉంటుందని కరీంనగర్ స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు ఎల్. రమణ అన్నారు. జగిత్యాల జిల్లా ఉపాధ్యాయ భవనంలో జిల్లా విద్యాధికారి కె రాము,తపస్ రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్, దంతవైద్యులు రాజశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యులు విద్యార్థుల భవితను తీర్చిదిద్దడంలో ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలోనూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలోనూ తపస్ సభ్యుల కృషి ప్రశంసనీయమన్నారు. ఆనంతరం తపస్ రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్ మాట్లాడుతూ పిఆర్సి, డిఏల వంటి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని అన్నారు. టీచర్ల ఎదుర్కొంటున్నా సమస్యల పరిష్కారంలో రాజిలేని పోరాటం చేస్తానని పేర్కొన్నారు. తపస్ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకోసం శ్రమిస్తుందని రాజశేఖర్ తెలిపారు. నూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా బాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిన్పల్లి ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తపస్ ముందుంటుందన్నారు. తపస్ రాష్ట్ర బాధ్యులు అయిల్నేని నరేందర్ రావు,గడ్డం మహిపాల్ రెడ్డి, భోనగిరి దేవయ్య,వీరమల్ల వెంకటరమణరావు తదితరులు ప్రశాంగించారు.

# భక్తులను ఆకట్టుకున్న శివ పురాణ ప్రవచనం

జగిత్యాల : జగిత్యాల జిల్లా కేంద్రం గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో శివ మహా పురాణ ప్రవచనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. భాగవత సప్తాహ ప్రవచన కర్త,అభినవ శుక, భాగవత భాస్కర బిరుదాంకితులు బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మచే శ్రీ శివ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం జగిత్యాలలో మంగళవారం ఘనంగా ప్రారంభమై ఈనెల 28 వరకు కొనసాగనున్నది. గుట్టపై రాజేశ్వర స్వామిని దర్శించుకున్న భాస్కర శర్మ ప్రత్యేక పూజలు చేసి, వ్యాస పీఠం ముందు ఆశీనులై భక్తులకు శివ పురాణంలోని అనేక ఘట్టాలను అత్యద్భుతంగా వివరిస్తుంటే శ్రోతలు మంత్రముగ్ధులయ్యారు.

## జయశాంతికి మంత్రి ఫోన్

విజయవాడ : మహిళా కానిస్టేబుల్ జయశాంతిపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ప్రశంసలు కురిపించారు. ఆమెకు స్వయంగా ఫోన్ చేసి అభినందించారు. విధి నిర్వహణలో లేనప్పటికీ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించిన తీరును మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా జయశాంతి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జయశాంతి వంటి వారి నిబద్ధత వల్ల పోలీసు శాఖపై ప్రజల్లో మరింత గౌరవం, నమ్మకం పెరుగుతాయని మంత్రి అనిత అన్నారు. జయశాంతి చూపిన స్ఫూర్తి ప్రశంసనీయమని పేర్కొన్నారు. హోంమంత్రిని కలిసేందుకు జయశాంతి ఆసక్తి చూపగా, త్వరలోనే తప్పకుండా కలుద్దామని అనిత హామీ ఇచ్చారు. ఈ విషయంపై మంత్రి అనిత ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ప్రత్యేకంగా పోస్టు పెట్టారు.

## జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత

హైదరాబాద్ : బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సిట్ విచారణ నేపథ్యంలోజూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ఎదుట సాయంత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీశ్ రావుకు నోటీసులు జారీ చేయడం కక్షపూరిత చర్య అని, రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అధికార పార్టీ కావాలనే విచారణ పేరుతో వేధిస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశాంత్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, సంజయ్‌లు తెలంగాణ భవన్ నుండి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లారు. అక్కడ పోలీసులకు వ్యతిరేకంగా, హరీశ్ రావుకు అనుకూలంగా బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలను చెదరగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు, హరీశ్ రావు విచారణ ముగియనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున అక్కడికి తరలి వస్తున్నారు.

## బోర్డు విలీనంతోనే నియోజకవర్గ అభివృద్ధి-ఎమ్మెల్యే శ్రీ గణేష్




కంటోన్మెంట్ :జనవరి 21: ప్రజాకలం ప్రతినిధి కంటోన్మెంట్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే బోర్డు విలీనమే ఏకైక మార్గమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే చేపట్టిన రిలే నిరహార దీక్షలో రెండో రోజుకు చేరుకుంది. నామినేటెడ్ వ్యవస్థకు స్వస్తి పలికి కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం వెంటనే కంటోన్మెంట్ బోర్డు విలీన ప్రక్రియను ప్రారంభించాలనే డిమాండ్ చేశారు. రెండోరోజు రోజు దీక్ష కు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్, టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాత పాల్గొని సంగీభవం తెలిపారు. రాజులు యువరాజులకు రాజ్యాలను అప్పజెప్పినట్లు కేంద్రం నామినేటెడ్ వ్యవస్థతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని మండి పడ్డారు. ఈటెల రాజేందర్ కి రాజకీయంగా పునర్జన్మ ఇచ్చిన కంటోన్మెంట్ ప్రజల నెత్తిన పెడుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐయన్టీయూసి రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, కంటోన్మెంట్ వికాస్ మంచ్, ఎమ్మార్పీఎస్ నాయకులు, పలు సంఘాల నాయకులు, హైదరాబాద్, సికింద్రాబాద్ , మేడ్చల్, సనత్ నగర్, కూకట్ పల్లి ప్రాంతాల నుంచి వివిధ కాలనీ, బస్తీల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ పై బీఆర్ఎస్ ద్వంద వైఖరి, కెసిఆర్ కు లేఖ రాసిన బీజేపీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కార్తీక రెడ్డి

సికింద్రాబాద్: జనవరి 21: ప్రజాకలం ప్రతినిధి



సికింద్రాబాద్ కార్పొరేషన్, లస్కర్ జిల్లా ఏర్పాటుపై బీఆర్ఎస్ చేస్తున్న దొంగ వైఖరి పై బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక రెడ్డి తీవ్రంగా స్పందించారు .బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఈ విధానంపై బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు బహిరంగ లేఖ రాశారు. గడిచిన పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాడు మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రజలపై తమ వైఖరిని రుద్దుతున్నారని ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా ఉన్న తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ స్పీకర్ గా పనిచేసిన పద్మారావు గౌడ్ ఆనాడు సికింద్రాబాద్ కార్పొరేషన్ లేదా లస్కర్ జిల్లాపై ఎందుకు నోరు ఎత్తలేదు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక కేంద్ర మంత్రిగా పనిచేస్తున్న కిషన్ రెడ్డి సికింద్రాబాద్ కోసం కట్టుబడి ఉన్నారని వెల్లడించారు. ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలని ఆమె కోరారు.

# ఆన్‌లైన్‌కే గులాబీ పరిమితమా?

హైదరాబాద్ : తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగకముందే రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రధానంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య క్షేత్రస్థాయి పోరాటం విషయంలో స్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇప్పటికే ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టగా, బీఆర్ఎస్ మాత్రం కేవలం ప్రకటనలకే పరిమితమవుతోంది. నెల రోజుల క్రితం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగి, పదిహేను రోజుల్లో మూడు జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం వస్తుందని అందరూ భావించారు. కానీ, ఆ గడువు ముగిసి నెల రోజులు గడుస్తున్నా, ఆ సభల ఊసే ఎత్తకపోవడం పార్టీ క్యాడర్‌కూ ఇబ్బందికరంగానే మారింది. కేసీఆర్ ప్రకటన తర్వాత క్షేత్రస్థాయిలో ఎలాంటి కదలిక లేకపోవడంతో, ద్వితీయ శ్రేణి నాయకత్వం, కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యలపై రోడ్డెక్కి పోరాడాల్సిన సమయంలో, కేసీఆర్ మౌనం దాల్చడం బీఆర్ఎస్ వ్యూహకర్తలను కూడా ఆలోచనలో పడేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ కార్యాచరణలో అత్యంత చురుకుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే జిల్లాల పర్యటనలు ప్రారంభించిన ఆయన, వచ్చే నెలలో తొమ్మిది జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు ప్రణాళికలు సిద్ధం చేశారు. పాలమూరులో ట్రిపుల్ ఐటీ శంకుస్థాపన, మేడారంలో కేబినెట్ భేటీ వంటి నిర్ణయాల ద్వారా పాలనను ప్రజల వద్దకు తీసుకెళ్తూనే, రాజకీయంగా కూడా మైలేజ్ పొందే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తుండటంతో కాంగ్రెస్ శ్రేణులు పూర్తిస్థాయి ఎన్నికల మోడ్‌లోకి వెళ్లిపోయాయి. బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం సోషల్ మీడియా విమర్శలు, ప్రెస్ మీట్లు , ట్విట్టర్ వేదికగా చేసే ఆరోపణలకే పరిమితం అవుతోంది. కేటీఆర్, హరీష్ రావు వంటి నేతలు నిత్యం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నప్పటికీ, అది కేవలం డిజిటల్ వేదికలకే పరిమితం కావడం వల్ల సామాన్య ఓటరుపై దాని ప్రభావం తక్కువగా ఉంటోంది. రాజకీయాల్లో కంటికి కనిపిస్తేనే ఓటు అనే సూత్రం బలంగా ఉంటుంది. రేవంత్ రెడ్డి జనంలోకి వెళ్తుండగా, బీఆర్ఎస్ నేతలు ఇళ్లకే పరిమితమవ్వడం ఆ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో చేటు తెచ్చే ప్రమాదం ఉంది. మున్సిపల్ ఎన్నికలు అనేవి స్థానిక సమస్యలు, నేరుగా ఓటరుతో ముడిపడి ఉన్నవి. ఇక్కడ భావోద్వేగాల కంటే నాయకుల చురుకుదనం ముఖ్యం. రేవంత్ రెడ్డి దూకుడును అడ్డుకోవాలంటే బీఆర్ఎస్ కేవలం ఆరోపణలతో సరిపెట్టకుండా, కేసీఆర్ చెప్పినట్లుగా బహిరంగ సభల ద్వారా ప్రజల్లోకి వెళ్లాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో, అధికార యంత్రాంగం, సంక్షేమ పథకాల జోరుతో దూసుకుపోతున్న కాంగ్రెస్‌ను ఎదుర్కోవడం గులాబీ దళానికి కత్తిమీద సామే అవుతుంది. రాజకీయాల్లో టైమింగ్ చాలా ముఖ్యం. రేవంత్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల వేటను ప్రారంభించిన తరుణంలో, బీఆర్ఎస్ ఇంకా సభల ముహూర్తాల కోసమే ఎదురుచూస్తుండటం ఆ పార్టీ బలహీనతను సూచిస్తోంది. ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు బీఆర్ఎస్ తన పంథాను మార్చుకోకపోతే, పట్టణ ఓటర్లు అధికార పార్టీ వైపు మొగ్గు చూపే అవకాశం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది.



## సికింద్రాబాద్‌లో యాంకర్ సుమా కనకాల సందడి, కుబేరా సిల్క్స్‌ను ప్రారంభోత్సవం

**వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించుకున్న కుబేరా సిల్క్**



సికింద్రాబాద్: జనవరి 21: ప్రజాకలం ప్రతినిధి

వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించుకున్న కుబేరా సిల్క్ చీరలు నాణ్యత, విశ్వసనీయత, సరసమైన ధరలకే లభిస్తున్నాయని యాంకర్ సుమా వెల్లడించారు. సికింద్రాబాద్‌లో నూతనగా ఏర్పాటు చేసిన కుబేరా సిల్క్స్?ను షో రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. కుబేరా సిల్క్స్ వేగవంతమైన వృద్ధి సాధిస్తున్నట్లు యాంకర్ సుమా కనకాల ప్రశంసించారు. సంస్థ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కేవలం ఆరు నెలల్లోనే మూడు బ్రాంచ్ లు ప్రారంభించి వినియోగదారుల మనస్సును గెలుచుకున్నారని వెల్లడించారు. వివాహాలు, పండుగలు ప్రత్యేక సందర్భాల కోసం ప్రత్యేకంగా వస్త్రాలను అందిస్తున్నారని వివరించారు. ప్రారంభత్సవం సందర్భంగా ప్రత్యేక అఫర్స్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. మూడు రోజుల పాటు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కుబేరా సిల్క్స్ యాజమాన్యం మాట్లాడుతూ, 2025 జూలై 12న ప్రారంభమైన మా ప్రయాణానికి కస్టమర్ల నుంచి లభించిన ఆదరణే మా బలంగా నిలిచింది. ఆరు నెలల్లో మూడు బ్రాంచ్‌లు ప్రారంభించడం, మా నాణ్యతపై ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. సికింద్రాబాద్ జనరల్ బజార్?లోని ఈ షోరూమ్ ప్రారంణించడం ఒక మైలురాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ చిరా సుజాత శ్రీకాంత్, శ్రీకాంత్, ఆర్య వైశ్య కార్పోరేషన్ ఛైర్మెన్ కాల్వ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కవిత పార్టీ కోసం.. రంగంలోకి ప్రశాంత్



హైదరాబాద్ : తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మరో కీలక మలుపు తిరగబోతోంది. బీఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకత్వంతో విభేదాలు, అనంతర బహిష్కరణ పరిణామాల తర్వాత కల్వకుంట్ల కవిత తన రాజకీయ అస్తిత్వం కోసం సొంత గూడు ఏర్పాటుకు సిద్ధమయ్యారు. ఉగాది పర్వదినాన కొత్త పార్టీని ప్రకటించే దిశగా శరవేగంగా అడుగులు పడుతుండటం, దానికి జాతీయ స్థాయి వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ తెరవెనుక సహకారం అందిస్తుండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కవితకు మొదటి నుంచీ 'తెలంగాణ జాగృతి' అనే బలమైన సాంస్కృతిక వేదిక ఉంది. మలిదశ తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్తం చేయడం ద్వారా ఆమె ప్రజల్లోకి వెళ్లారు. ఇప్పుడు అదే జాగృతిని రాజకీయ పార్టీగా మార్చాలని ఆమె భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఉన్న కేడర్, జిల్లాల వారీగా ఉన్న నెట్‌వర్క్ ఆమెకు కలిసివచ్చే అంశం. ఎమ్మెల్సీగా వీడ్కోలు చెబుతూ ఆమె చేసిన వ్యాఖ్యలు, తాను ఒంటరిని కాదని, ప్రజల అండతో కొత్త ప్రస్థానం మొదలుపెడతానని స్పష్టం చేశాయి. ఈ మొత్తం ఎపిసోడ్‌లో అత్యంత ఆసక్తికరమైన అంశం ప్రశాంత్ కిశోర్ ప్రమేయం. గతంలో వైఎస్ జగన్, మమతా బెనర్జీ, ఎంకే స్టాలిన్ వంటి నేతలకు అధికారాన్ని అందించిన ట్రాక్ రికార్డ్ పీకేకు ఉంది. కవితతో ఆయన వరుస భేటీలు జరిపారన్న వార్తలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. తెలంగాణలో ప్రస్తుతం బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల పట్ల ఉన్న అసంతృప్తిని కవితకు అనుకూలంగా ఎలా మలచాలో పీకే విశ్లేషించగలరు. కవితను కేవలం ఒక మాజీ నేతగా కాకుండా, ఒక బాధితురాలిగా లేదా ప్రత్యామ్నాయ శక్తిగా జనాల్లోకి తీసుకెళ్లే వ్యూహాన్ని ఆయన రచించవచ్చు. అయితే, ఇటీవల బీహార్‌లో సొంతంగా పార్టీ పెట్టిన ప్రశాంత్ కిశోర్ ఆశించిన ఫలితాలను సాధించలేకపోయారు. గ్రౌండ్ రియాలిటీకి, వ్యూహాలకు మధ్య ఉన్న వ్యత్యాసం అక్కడ బయటపడింది. బయట రాజకీయాల్లో వేలు పెట్టకుండా.. చాలా కాలంగా తన సొంత పార్టీ జన సురాజ్ కార్యకలాపాలకే పరిమితమైన పొలిటికల్ స్ట్రాటజిస్ట్ ప్రశాంత్ కిశోర్ తనంతట తానుగా ఆ మధ్య కవితకు ఫోన్ చేశారంట. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఇబ్బందికర పరిస్థితి నుంచి బయటకు వచ్చిన కేసీఆర్ కుమార్తెకు సాయం చేస్తానని తానే ఆఫర్ చేశారంట. రాజకీయ పార్టీలకు వ్యూహాలను అందించే ఏఖంఅను స్థాపించి నడిపించిన ప్రశాంత్ కిషోర్ దేశంలో చాలా రాజకీయ పార్టీలకు సేవలందించారు. ఆ తర్వాత ఏఖంఅ నుంచి బయటకువెళ్లి సొంత రాష్ట్రం బిహార్‌లో రాజకీయ పార్టీని నిర్మించుకున్నారు. ఏఖంఅ నుంచి బయటకెళ్లాక పార్టీలు అడిగితే పర్సనల్‌గా సాయం చేయడమే తప్ప.. ప్రొఫెషనల్‌గా పనిచేయని ప్రశాంత్ కిషోర్ తనంతట తాను కవితకు సాయం చేస్తానని చెప్పడమే విశేషం. కవిత బీఆర్ఎస్ ను వీడినప్పటి నుంచి ఇప్పటివరకూ వీరిద్దరి మధ్య నాలుగైదు సార్లు చర్చలు జరిగాయి. కవితను కలవడం కోసం ప్రశాంత్ కిషోరే స్వయంగా హైదరాబాద్ వచ్చారు. "ప్రశాంత్ కిషోర్ తో చాలా కాలంగా చర్చలు నడుస్తున్నాయి. ఆయనంతట ఆయనే మాతో కలుస్తామని ప్రపోజల? పెట్టారు. అక్టోబర్ -నవంబర్ లో కొన్ని సమావేశాలు జరిగాయి. డిసెంబర్‌లో కూడా హైదరాబాద్ వచ్చారు. ఈ సంక్రాంతికి ముందు నాలుగు రోజులు హైదరాబాద్‌లోనే ఉన్నారు. అప్పుడు ప్రతిరోజూ కవిత-ఆయన చర్చలు జరిపారు" అని ఆ పార్టీ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ,ఈ భేటీల్లో పార్టీ నిర్మాణం, ప్రజల్లోకి వెళ్లే విధానం , పార్టీ సిద్ధాంతాలపై లోతైన కసరత్తు జరిగినట్లు సమాచారం. "తెలంగాణ ప్రజల కోసం.. ప్రజల భాగస్వామ్యంతో" అనే నినాదంతో ఈ పార్టీ ఉండాలని కవిత భావిస్తున్నట్లు సమాచారం. ప్రశాంత్ కిశోర్‌తో కవితకు బీఆర్ఎస్ లో ఉన్నప్పటి నుంచే సన్నిహిత సంబంధాలున్నాయి. అప్పట్లో ఆ పార్టీ కోసం ప్రశాంత్ కిషోర్ పనిచేశారు. ఆ సందర్భంగా కవితతో కలిసి పని చేశారు. ఆ సాన్నిహిత్యం ద్వారానే ఇప్పుడు తనంతట తానుగా తెలంగాణలో కవితకు సహకారం అందించేందుకు ఆయన ముందుకొచ్చారు. పార్టీ ప్రకటనకు ముందే పక్కా ప్రణాళికతో కవిత ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 50 ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు క్షేత్రస్థాయిలో ప్రజల అవసరాలు, ఆకాంక్షలు , సమస్యలపై లోతైన అధ్యయనం చేస్తున్నాయి. ప్రజల అవసరాలకు అనుగుణంగానే పార్టీ విధానాలను రూపొందించాలని కవిత నిర్ణయించుకున్నారు. తెలంగాణ రాజకీయ అస్తిత్వాన్ని కాపాడుతూనే, ప్రజా కేంద్రీకృత పాలనను అందించడమే ఈ కొత్త పార్టీ ప్రధాన ఎజెండాగా ఉండబోతోందని తెలుస్తోంది. ప్రశాంత్ కిషోర్‌తో చర్చలు తుది దశకు చేరుకున్నాయని, పార్టీ పేరు , లోగోపై కూడా ప్రాథమికంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం అందుతోంది. అయితే, ఈ పరిణామాలపై అటు కవిత నుంచి కానీ, ఇటు ప్రశాంత్ కిషోర్ నుంచి కానీ ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ధృవీకరణ రాలేదు. అయినప్పటికీ, కమిటీల ఏర్పాటు, పీకేతో వరుస భేటీలు చూస్తుంటే, తెలంగాణలో త్వరలోనే ఒక కొత్త రాజకీయ ప్రత్యామ్నాయం తెరపైకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో, తెలంగాణ వంటి ఉద్వేగభరిత రాష్ట్రంలో పీకే వ్యూహాలు కవితను ఏ మేరకు గట్టెక్కిస్తాయనేది ప్రశ్నార్థకమే. కవిత తన కొత్త పార్టీ ద్వారా ప్రధానంగా బీఆర్ఎస్ ఓటు బ్యాంకును, ముఖ్యంగా అసంతృప్త నేతలను టార్గెట్ చేసే అవకాశం ఉంది. పార్టీ నుండి బహిష్కరణకు గురైన తర్వాత ఆమెలో పెరిగిన కసి, గత కొన్ని రోజులుగా ఆమె చేస్తున్న విమర్శలు గమనిస్తే.. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ను దెబ్బతీయడమే ఆమె తక్షణ కర్తవ్యంగా కనిపిస్తోంది. ఒక రకంగా చెప్పాలంటే, సొంత తండ్రి కట్టిన కోటపైనే ఆమె తిరుగుబాటు బావుటా ఎగురవేయబోతున్నారు. కవిత ముందున్న మార్గం అంత సులభమేమీ కాదు. తెలంగాణలో ఇప్పటికే మూడు ప్రధాన పార్టీలు బలంగా ఉన్నాయి. ఇలాంటి త్రిముఖ పోటీలో నాలుగో శక్తిగా ఎదగాలంటే బలమైన ఎజెండా ఉండాలి. కేవలం 'రివెంజ్ పాలిటిక్స్' తో పార్టీని నడపడం అసాధ్యం.

## కాంగ్రెస్ జెండా తీస్తే దీక్షలో కూర్చుంటాం

### -బీఆర్ఎస్ నేత మన్నే క్రిశాంక్

### రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో 29 కేసులు, ప్రశ్నిస్తే తప్పని ఇబ్బందులు

కంటోన్మెంట్: జనవరి 21: ప్రజా కలం ప్రతినిధి

కంటోన్మెంట్ బోర్డ్ విలీనంపై ప్రతిపక్షాల సైతం స్పందించారు. స్థానిక ఎమ్మెల్యే చేపట్టిన రిలే నిరాహార దీక్షకు తాము మద్దతు తెలుపు తామని, దీక్ష వద్ద పార్టీ జెండాను తొలగిస్తే తమ పూర్తి సహకారం ఉంటుందని టిఆరచవతీతీచస్ నేత క్రిశాంక్ తెలిపారు. కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయం ముందు నిరసన తెలిపినందుకు తనపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదయిందని తెలిపిన ఆయన, తాను కాల్చిన కుర్చీ తన వద్దనే ఉందని బహిర్గతం చేశారు. బోర్డు విలీనంపై స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. మున్సిపల్ కార్పొరేషన్ లో బోర్డు వెళ్లిన ఎప్పుడు చేస్తారు? ఎంత సమయం తీసుకుంటారు? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే బోర్డు విలీనం కోసం రిలే నిరాహార దీక్ష చేస్తే ఆయన ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నామినేటెడ్ పదవి పొడగిస్తూ వస్తున్న బిజెపి ప్రజలను మోసం చేస్తుందన్నారు. రాజకీయ లబ్ధి కోసమే బోర్డు విలన్ విలీనంను అడ్డుకుంటున్నట్లు ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని పిలుపు నిచ్చారు. పార్టీలకతీతంగా బోర్డు విలీనం కోసం పోరాటం చేస్తే తాము పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆరచవతీతీచస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జియోట్యాగింగ్‌తో తప్పిపోయిన వారి చెక్

వరంగల్ : దక్షిణ భారత కుంభమేళాగా ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఈసారి సరికొత్త సాంకేతిక సొబగులను అద్దుకుంటోంది. ఈ నెల 28 నుంచి 31 వరకు జరగనున్న ఈ మహా జాతర కోసం తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ముందెన్నడూ లేని విధంగా కృత్రిమ మేధ పరిజ్ఞానాన్ని వినియోగించుకోనున్నాయి. భద్రతా ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, జాతర ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించారు. జాతరలో భద్రతను పర్యవేక్షించేందుకు 'మేడారం 2.0'లో భాగంగా 'టీజీ-క్వెస్ట్' అనే అత్యాధునిక ఏఐ డ్రోన్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. దాదాపు 30 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన దట్టమైన అటవీ ప్రాంతం, జంపన్నవాగు, రద్దీగా ఉండే రహదారులపై ఈ డ్రోన్లు నిరంతరం నిఘా ఉంచుతాయి. కేవలం డ్రోన్లే కాకుండా.. ఆకాశంలో ఎగిరే హీలియం బెలూన్లకు పాన్-టిల్ట్-జూమ్ కెమెరాలను అమర్చారు. ఇవి అత్యంత ఎత్తు నుంచి కూడా రద్దీని విశ్లేషించి, తొక్కిసలాట జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందే పసిగట్టి అధికారులను అప్రమత్తం చేస్తాయి. దాదాపు 13 వేల మంది పోలీసు సిబ్బంది ఈ అత్యాధునిక నిఘా నీడలో విధులు నిర్వహించనున్నారు. గత జాతరలో సుమారు 30 వేల మంది వరకు తప్పిపోయిన చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని.. ఈసారి వొడాఫోన్-ఐడియా సహకారంతో 'జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్' వ్యవస్థను సిద్ధం చేశారు. పస్రా, తాడ్వాయి మార్గాల్లోని కౌంటర్లలో వృద్ధులు, పిల్లల వివరాలను నమోదు చేసి వారికి క్యూఆర్ కోడ్ కలిగిన జియోట్యాగ్‌లను కడతారు. ఒకవేళ ఎవరైనా తప్పిపోతే, ఈ ట్యాగ్‌ను స్కాన్ చేయడం ద్వారా వారి పూర్తి వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు. శబరిమలలో విజయవంతమైన ఈ విధానాన్ని ఇప్పుడు మేడారంలో అమలు చేస్తున్నారు.

# ప్రజల తరపున పోరాడుతున్న సిపిఎం పార్టీ

## 12వ వార్డు అభ్యర్థి బండ్లస్వామి ని గెలిపించండి

## గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ 5 వార్డుల్లో పోటీ







గజ్వేల్:21 జనవరి 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 2026 ఎన్నికల్లో సిపిఎం పార్టీ ఐదు వార్డులో పోటీ చేస్తుందని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య తెలిపారు. మొదటి దఫాగా12వ వార్డు అభ్యర్థిగా బండ్ల స్వామిని ప్రకటించడం జరిగింది. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సిపిఎం పార్టీ గా ఇళ్ల స్థలాలు,సిసి రోడ్లు, మున్సిపల్ అనేక రకాల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.కార్మికులు,రైతులు,ఉద్యోగుల, మహిళల,సమస్యలపై పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మల్లన్న సాగర్ భూసేకరణ సమయంలో సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి 15 రోజులపాటు గ్రామాలలో పర్యటించి ప్రజలను చైతన్యం చేశారని అన్నారు.2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని, నష్టపరిహారం పెంచాలని ఆందోళన చేయడం జరిగిందని అన్నారు.సిపిఎం పార్టీ నాయకులు గ్రామాల ప్రజల కోసం 14 రోజులపాటు జైలు శిక్ష అనుభవించడం జరిగిందని అన్నారు. పంపు గ్రామాల ప్రజలందరికీ ప్యాకేజీలు ఇవ్వాలని,ఉపాధి కల్పించాలని,ఇల్లు, ప్లాట్లు రిజిస్ట్రేషన్లు చేయాలని అనేక దఫాలుగా ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.ప్రజల తరపున పోరాడే సిపిఎం పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. బండ్ల స్వామి కార్మికునిగా ఉద్యోగం నిర్వహించుకుంటూ ప్రజల కోసం గత 25 సంవత్సరాలుగా పేదలు,రైతుల పక్షాన పోరాటం నిర్వహించడం జరుగుతుందని 12వ వార్డులో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రంగారెడ్డి,హమ్మద్, రమేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు



# జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్

## ధర్మ రక్షణ సభకు సంపూర్ణ మద్దతు తెలిపిన రంగారెడ్డి జిల్లా న్యాయవాదులు

## బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు

మహేశ్వరం, జనవరి 21,(ప్రజా కలం)

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో, గణేష్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ శనివారం నాడు బాలాపూర్‌లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను ఘనంగా విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు పిలుపునిచ్చారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా న్యాయవాదులను ప్రత్యేకంగా కలుసుకుని, ధర్మ రక్షణ సభకు సంబంధించిన కరపత్రాలను అందజేసి సభకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు తమ సంపూర్ణ మద్దతును తెలపడం జరిగిందని బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు తెలిపారు.

# 8 సంవత్సరాల తరువాత కుటుంబసభ్యుల చెంతకు చేర్చిన మాతృదేవోభవ అనాధ ఆశ్రమం ఫౌండర్ గట్టు గిరి

మహేశ్వరం, జనవరి 21, (ప్రజా కలం)

చనిపోయాడు అనుకున్న మరొక్క వ్యక్తిని మాములు మనిషిగా మార్చి





8 సంవత్సరాల తరువాత కుటుంబసభ్యుల చెంతకు చేర్చిన మాతృదేవోభవ మహారాష్ట్ర,పూణే ,హవేలీ తాలుక,కుంజిర్ వాడికి చెందినా నారాయణ్ గులాబ్ కల్భోర్ అనే వ్యక్తి గత ఎనిమిది సంవత్సరాల క్రితం నారాయణ్ గులాబ్ కల్భోర్ అనే వ్యక్తి మతిస్థిమితం సరిగ్గా లేకపెరిగిన జుట్టు గడ్డం,మాసిన బట్టలతో సికింద్రాబాద్ ప్రాంతంలో తిరుగుతుండగా నాలుగు సంవత్సరాల క్రితం మాతృదేవోభవ అనాధ ఆశ్రమానికి స్థానికులు సమాచారం అందించడం తో ఆ వ్యక్తిని చేరదీసి ఆశ్రమంలో ఆశ్రయం కల్పించడం జరిగింది.ఆ వ్యక్తిని గురించి వివరాలు కనుగొనే ప్రయత్నం చేయగా తనగురించి ఏమి చెప్పేవాడు కాదు.గత కొన్ని రోజుల క్రిందట అతనికి ఆధార్ ను నమోదు చేసే క్రమంలో అతని ఫింగర్ ప్రింట్స్ పెట్టగానే అతను ఇదివరకే ఆదార్ ను కలిగి ఉన్నాడని తెలిసి ఆధార్ హెడ్ ఆఫీస్ అమీర్ పేట్ కు తీసుకెళ్ళి అతని ఆధార్ను తీసుకొని అందులో ఉన్న ఫోన్ నెం సంప్రదించగా వారి కుమారుడు తమ తండ్రి ఉన్నాడని తెలుసుకుని భావోద్వేగశీ తో కన్నీరు కార్చడం జరిగింది.తమ తండ్రి చనిపోయడనుకున్నామని అని బాధతో తెలుపుతూ తమ తండ్రిని మళ్ళీ చూస్తామనుకోలేదని తమ తండ్రిని తమ చెంతకు చేర్చినా ఆశ్రమం వ్యవస్థాపకులు గట్టు గిరికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు.ఆదిబట్ల ఎస్.ఐ వెంకటేష్ సమక్షంలో వారి కుమారులు యోగేష్ నారాయణ్,జీవన్ నారాయణ్ లకు కు తమ తండ్రిని అప్పగించడం జరిగిందని మాతృదేవోభవ అనాధ ఆశ్రమం ఫౌండర్ గట్టు గిరి అన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## కాంగ్రెస్ నాయకులు

గజ్వేల్:21 జనవరి 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు క్యాసారంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ సయ్యద్ బాబా,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంటేరి మల్లా రెడ్డి,కప్ప రజిత భాస్కర్, కప్ప మహేష్ చేతుల మీదుగా కాంగ్రెస్



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి మహిళలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఇంటింటికీ చేరుతున్నాయన్నారు.గత ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని విస్మరించిందని, రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళాలు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

గజ్వేల్:21 జనవరి 2026 ( ప్రజా కలం ప్రతినిధి)



ప్రస్తుత విద్యాసంవత్సరానికి తెలంగాణ ఎస్సీ, బిసి, ఎస్టీ, జనరల్ గురుకులాలలో 5వ తరగతిలో నూతన ప్రవేశాలకై మరియు ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు మిగిలి పోయిన ప్రవేశాలకై, ఫిబ్రవరి 22 తేదిన జరిగే ఉమ్మడి ప్రవేశ పరీక్షకై,ఈ నెల 25వ తేది లోగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, గురుకులాలు అందించే ఉచిత నాణ్యమైన విద్యా,మెరుగైన వసతి సౌకర్యాలు అందిపుచ్చుకోవాలని, వర్గల్ సాంఘిక సంక్షేమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యస్.శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు.

# ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

గజ్వేల్, 21 జనవరి 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్?లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో తెలంగాణ మెడికల్ మరియు హెల్త్ ఔట్?సోర్సింగ్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్?నుఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అన్నపూర్ణ హాజరయ్యారు.యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ అన్నపూర్ణ చేతుల మీదుగా క్యాలెండర్?ను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, స్వామి, నవీన్, భాను, కమలాకర్, మధు,శ్రీనివాస్, హుస్సేన్, దేవేందర్, ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఇటిక్యాల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్.

## గెలుపొందిన నగదు బహుమతులు

## అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితునికి ఆర్థిక సహాయం..



**గజ్వేల్ నియోజకవర్గం:21 జనవరి 2026 ( ప్రజా కలం ప్రతినిధి)**

గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ క్రీడా అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో గెలుపొందిన అభ్యర్థులకు ప్రథమ,ద్వితీయ బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో గ్రామ యువకులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని,పోటీలో గెలుపొందిన వారిని అభినందిన్నా,మొదటి బహుమతికి షీల్డ్ కప్ తో పాటు 5000 రూపాయలు నగదు,రెండవ బహుమతికి షీల్డ్ కప్ తో పాటు 2500 అందజేస్తున్నామని తెలిపారు.ఈ క్రికెట్ పోటీలో గెలుపొందిన అభ్యర్థి తుమ్మ సంతోష్ టీమ్ మాట్లాడుతూ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఎర్రోళ్ల ఆనంద్ కు ఒక నెలకు సరిపడా మందుల కోసం ఆర్టిక సహాయం చేస్తున్నామని తెలిపారు.కష్టాల్లో ఉన్న తన తోటి మిత్రుడికి సహాయం చేయడం చాలా సంతోషం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ క్రీడా కమిటీ అధ్యక్షుడు నర్సోళ్ల ఐలయ్య, ఉపాధ్యక్షులు తుమ్మ సంతోష్,మన్నే హేమంత్ లు,ప్రధాన కార్యదర్శి బక్కోళ్ల మల్లేష్,ఆర్గనైజర్ బత్తిని ప్రవీణ్ గౌడ్, కోశాధికారి ఎల్లోల నాగరాజు,కార్యదర్శి విరబత్తిని అజయ్,ఇటిక్యాల గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను రాజు చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

## వ్యవసాయ యాంత్రికరణ పథకం రాయితీపై వ్యవసాయ పరికరాల పంపిణీ

## మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య



మహేశ్వరం, జనవరి 21, (ప్రజా కలం)

రైతులను రాజు చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య అన్నారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము కందుకూరు మండల కేంద్రంలో రైతు వేదిక కార్యాలయంలో వ్యవసాయ యాంత్రికరణ పథకం రాయితీపై వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ సభావాత్ కృష్ణ నాయక్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన విధానంతో అదే విధంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు రాష్ట్రంలోనే రైతులను రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సూచనలతో రైతులందరికీ తగు న్యాయం జరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కసారి ఆలోచిస్తే, ఈ కొద్ది కాలంలోనే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఎంత ప్రాధాన్యం ఇచ్చిందో స్పష్టంగా కనిపిస్తుందని రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నరకం పంటలకు బోనస్, రైతుల ఇన్సూరెన్స్, పంట నష్టాలకు పరిహారం, విద్యుత్ సబ్సిడీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలతో పాటు ఇతర వ్యవసాయ సంక్షేమ కార్యక్రమాలను కలిపి, వ్యవసాయ రంగానికి అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ సభావాత్ కృష్ణ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, మార్కెట్ అధికారులు ఏడిఏ సుధారాణి, ఏవో లావణ్య ఎంపీడీఓ సరిత మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పుష్ప దర్శన్.ప్రశాంత్, యుగంధర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి సురేందర్, కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల్లో విజేత ఆర్టీసీ కండక్టర్ సుజాత

ప్రజా కలం ప్రతినిధి సంగారెడ్డి 21 రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ సంగారెడ్డి డిపోలో ముగ్గుల పోటీ లు నిర్వహించారు ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు కూడా అందజేశారు ఈ ముగ్గుల పోటీలో కండక్టర్ సుజాత డిపో మేనేజర్ ఉపేందర్ ఎంబీఏ అరుణా చేతుల మీదుగా బహుమతులు తీసుకున్నారు



# అక్రమ మద్యం పట్టివేత

## - బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు
## - 61,473 రూపాయల గల మద్యం సీజ్

వలిగొండ జనవరి 21 ప్రజాకలం:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో



బెల్ట్ షాపులపై మంగళవారం పోలీసులు దాడులు చేసి 61,487 రూపాయల విలువ గల (81.675 లీటర్ల) మద్యాన్ని స్వాదీనం చేసకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.రెడ్లరేపాక గ్రామానికి చెందిన పంతంగి వెంకటేష్ తన కిరాణా షాప్ లో అక్రమంగా మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు దాడి చేసి,వివిధ రకాల బ్రాండ్లకు చెందిన సుమారు 61,473 రూపాయల మద్యాన్ని స్వాదీనం చేసుకుని,మద్యాన్ని సీజ్ చేసి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎసచవతీతీచ యుగంధర్ గౌడ్ తెలిపారు.

# సిటీ సివిల్ కోర్టుకు ప్రభుత్వ ప్లీడర్ గా ఎన్నికైన ఎన్.బొజ్జయ్యకు శుభాకాంక్షల వెల్లువ



హైద్రాబాద్ జనవరి 21(ప్రజాకలం న్యూస్)

సిటీ సివిల్ కోర్టుకు ప్రభుత్వ ప్లీడర్ గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా న్యాయవాది ఎన్.బొజ్జయ్యను బుధవారం మీర్పేట్ లోని వారి నివాసంలో కలిసి సీనియర్ న్యాయవాదులు పి.కృష్ణయ్య,జి.రమేష్ కుమార్,సీనియర్ జర్నలిస్ట్ గిరి ప్రసాద్,మిత్రులు పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి,పోల ప్రభాకర్,రాసని మధులు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# జగద్గిరిగుట్టలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజాకలం/జగత్గిరిగుట్ట. (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో బుధవారం 126 – జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట కొండపైగల శివ మార్కండేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన మార్కండేయ జయంతి వేడుకల కార్యక్రమానికి దేవాలయ ముఖ్య సలహాదారులు & డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ ఆహ్వానం మేరకు బిఆరచవతీతీచస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి మార్కండేయుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచంచలమైన విశ్వాసం, ధైర్యం మరియు ధర్మనిష్ఠతో యమునికే ఎదురు నిలిచి అమరత్వాన్ని పొందిన ఆదర్శ పురుషుడు మార్కండేయడని, స్వామివారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, దేవాలయ కమిటీ సభ్యులు బేతి గోపాల్, ఎర్వ శంకరయ్య, జనార్ధన్, దత్తాత్రేయ, ప్రభాకర్, ప్రవీణ్, రమేష్, రవి, రాములు, రాజు, రాము, మహేష్, దత్తు, ఎల్లయ్య, రాజకుమార్, మహిళా నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు విఠల్, దాసు, మల్లేష్ గౌడ్, జైహింద్, రాజు, పాపులు గౌడ్, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసిన మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు ఎంపీటీసీ జెడ్పిటిసి జెహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

మహేశ్వరం, జనవరి 21,(ప్రజా కలం)

ఎంపీటీసీ జెడ్పిటిసి జెహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు



మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రానున్న ఎంపీటీసీ జడ్పిటిసి జెహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని ప్రజల సంక్షేమ కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి పన్నం ప్రభాకర్ అన్నారు. మత్స్య కార్మికుల అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు ని అభినందించారు.

# ప్రజా సేవకై వస్తున్నా

## - మీ బిడ్డగా ఆశీర్వదించండి
## - వేములవాడ 24వ వార్డులో రేగుల మల్లికార్జున్ పోటీ



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో సయ్యద్ అలీ, వేములవాడ జనవరి 21 (ప్రజా కల ప్రతినిధి) :**

రానున్న వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని 24వ వార్డు కౌన్సిలర్గా భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత రేగుల మల్లికార్జున్ పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం వార్డు ప్రజలను కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రజల అభిప్రాయం,వారి సూచలనల మేరకు 24వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. భారతీయ జనతా పార్టీలో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మల్లికార్జున్ పార్టీలకతీతంగా వివాదరహితుడుగా మంచి పేరు సంపాదించుకున్నారు.వేములవాడ మున్సిపల్ చైర్మన్ పదవి ఈసారి బీసీ జనరల్ రిజర్వేషన్ కావడంతో ఆయన ఇక్కడి నుండి గెలిస్తే పార్టీ నుండి చైర్మన్ గా అవకాశం రావచ్చుననే ప్రచారం జోరుగా సాగుతోంది.దీంతో వార్డు ప్రజలు సైతం మల్లికార్జున్ నాయకత్వాన్ని బలపరుస్తూ పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆయన పోటీ దాదాపు ఖరారు కావడంతో తనదైన శైలిలో ప్రచారం మొదలుపెట్టారు.గెలుపే లక్ష్యంగా "ప్రజా సేవకై వస్తున్నా మీ బిడ్డగా ఆశీర్వదించండి" అనే నినాదంతో ఆయన ప్రజల ముందుకు వెళ్లుతున్నారు. మంచితనానికి మారుపేరుగా గుర్తింపు పొందిన రేగుల మల్లికా ర్జున్,ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ తోడుగా నిలిచే నాయకుడిగా వార్డులో విశేష ఆదరణ పొందుతున్నారు.నమ్మిన సిద్ధాంతం కోసం అంకితభావంతో పనిచేసే వ్యక్తిత్వం ఆయన ప్రత్యేకతగా స్థానికులు పేర్కొంటున్నారు.సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ,పేదలు-మధ్యతరగతి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేసిన అపారమైన అనుభవం ఆయనకు ఉంది.ముఖ్యంగా 24వ వార్డు అభివృద్ధి, ప్రజల సంక్షేమం, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల మెరుగుదలే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేస్తున్నారు.ఇలాంటి మంచి నాయకుడిని ఎన్నుకుంటేనే వార్డు సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవు తుందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు మెరుగ్గా అందుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలతో మమేకమై,వారి సమస్యలను తన సమస్యలుగా భావించే నాయకుడిగా రేగుల మల్లికార్జున్ పేరు వార్డులో విస్తృతంగా చర్చకు వస్తోంది. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ద్వారా వేములవాడ పట్టణ అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం నిధుల మంజూరుకు తమ పార్టీ తరుపున ఎల్లవేళలా కృషి చేస్తామని ఆయన ప్రజలకు తెలియజేస్తున్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆదరించి,ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి 24వ వార్డు కౌన్సిలర్ గా భారీ మెజార్టీ తో గెలిపించాలని మల్లికార్జున్ కోరుతున్నారు.

# 14వ జాతీయ మహాసభల వాల్ పోస్టర్ విడుదల

## ఐద్వా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మస్కు అరుణ
## అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి



మహేశ్వరం, జనవరి 21,(ప్రజా కలం)

కందుకూరు మండల చౌరస్తాలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 14వ జాతీయ మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మస్కు అరుణ మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25.26.27.28 తేదీలలో హైదరాబాదులో జరుగుతున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా జరుగుతున్న ఈ మహాసభల సందర్భంగా 25వ తేదీన ర్యాలీ బహిరంగ సభ ఉంటుందని అన్నారు. మహాసభకు వేలాదిగా తరలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు ఐద్వా మహిళా సంఘం మహిళల సమాన హక్కుల కోసం విద్యాబాల్యవిహాల నిషేధం కోసం వరకట్న వేధింపుల నిరోధ చట్టం కోసం స్థానిక సంస్థల 50 శాతం రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తున్నామన్నారు

మహిళలపై పెరుగుతున్న వేధింపులు అత్యాచారాలు హింస పై నిరంతరం పని చేస్తున్నామన్నారు కుల దురహంకార హత్యలు పెరిగిపోయాయి అన్నారు పేదరికం ని ఆసరాగా చేసుకుని అద్దె గర్భాల వ్యాపారం హెచ్చరిల్లుతుందని అన్నారు. అందు కోసం మనమందరం నడుము బిగించి పిడికిలెత్తి కదలాలి అన్నారు చారిత్రకమైన హైదరాబాదులో జరుగుతున్న ఈ 14వ మహాసభలకు చైతన్యంతో ప్రతి ఒక్కరు పాల్గొనాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అంకగాల కుమార్ సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బుడ్డీరాపు శ్రీనివాస్, మమత యాదమ్మ, లక్ష్మమ్మ,జంగమ్మ,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# విబేధాలు వీడి కలిసి ముందుకు సాగాలి

## నాయకుల మధ్య సమన్వయ లోపం వద్దు
## వచ్చే జడ్పీటీసీ ఎంపీటీసీ అన్ని స్థానాల్లో విజయమే లక్ష్యం
## గడప గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు చేరాయి
## కందుకూరు మండల కో- ఆర్డినేటర్స్ తో కిచ్చెన్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం, జనవరి 21, (ప్రజా కలం)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు ఉచిత సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం, రైతు రుణాల మాఫీ, సబ్సిడీలు అనేకం అందాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కార్యాలయంలో కందుకూరు మండల నాయకులు, సర్పంచులు, కో- ఆర్డినేటర్స్ తో ప్రత్యేకంగా కే ఎల్ ఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ కందుకూరు మండలంలో కాంగ్రెస్ చాలా బలంగా ఉందని సర్వే నివేదికలు చెబుతున్నాయని చెప్పారు. ఎంపీటీసీ జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపికలోనూ గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తామని మరోసారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.సీనియర్ నాయకులు, సర్పంచులు, కొత్తగా పార్టీలో చేరిన నాయకుల మధ్య సమన్వయ లోపం ఉండొద్దని కేఎలచవతీతీచర్ సూచించారు. కలిసికట్టుగా పని చేస్తే 16 ఎంపీటీసీ స్థానాలు, 1 జెడ్పీటీసీల్లో విజయం నల్లేరు మీద నడకేనని కిచ్చెన్నగారు ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆరచవతీతీచస్ ఎలాంటి అభివృద్ధి చేయకుండా జనాలను మభ్యపెట్టి, మాయ మాటలతో ఓట్లు కొల్లగొడుతున్నారని మీడియా, సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలని యువకులకు సూచించారు.ప్రతీ ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇల్లు పేద, మధ్య తరగతికి అందాయని కిచ్చెన్న గుర్తు చేశారు. విస్తృత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల్లో చైతన్యం తెచ్చేది జర్నలిస్టులే

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సులో మేడిపల్లి సిఐ గోవిందరెడ్డి

మేడిపల్లి జనవరి 21(ప్రజాకలం న్యూస్)

మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో బుధవారం రోడ్డు భద్రతపై అవగాహన




సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సిఐ గోవిందరెడ్డి మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని జర్నలిస్టులతో ప్రతిజ్ఞ చేపించారు. పోలీస్ డిపార్ట్మెంట్ సహా జర్నలిస్టులు కూడా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని చెప్పారు. మనం ట్రాఫిక్ రూల్స్ సక్రమంగా పాటిస్తే మనమే ఆదర్శవంతంగా ఎదుటి వ్యక్తులకు చెప్పవచ్చని అన్నారు.మీ జర్నలిస్టులే ప్రతినిత్యం వార్త రూపకంగా ప్రజలలో చైతన్యం తెస్తారని మీకు మొదటగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసానని, మా పోలీస్ డిపార్ట్మెంట్ సహా జర్నలిస్టులు కూడా రోడ్డు భద్రత వ్యవస్థపై రూల్స్ పాటించుకుంటూ ప్రజలలో మార్పు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు కృష్ణయ్య, తిరుపతయ్య, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీస్ కానిస్టేబుల్ వనజకు సన్మానం ఎస్పీ జడ్జి

ప్రజా కలం ప్రతినిధి జనవరి 21 సంగారెడ్డి జహిరాబాద్ రూలర్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వనజ సంక్రాంతి పండుగ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ముగ్గులు వేసి పోలీసుల నిబంధనలను ముగ్గు రూపంలో



వేసి అధికారుల ప్రజల మన్ననలను పొందినారు పోలీసులంటే రక్షకులని భక్షకులు కారని ప్రజల సేవకొరకే పోలీసులున్నారని ఆమె తెలిపారు పోలీస్ శాఖలో పోలీసుల నిబ్బంధనలను ముగ్గులో సూచిస్తూ మద్యం సేవించకూడదు, హోదా చిన్నదైనా బాధ్యత పెద్దదని సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని ముగ్గులు వేసిన చిత్రపటంలో అందరికీ తెలిసే విధంగా ముగ్గు వేయడంతో ఆకర్షితులై కానిస్టేబుల్ వనజ ను జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ సీనియర్ సివిల్ జడ్జి కవితా దేవి చేతుల మీదుగా మెమొంటో అందజేసి శాల్వాతో సన్మానం చేశారు . అంచలంచలుగా ఇంకా పైకి ఎదగాలని ఎస్పీ తెలిపారు .ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి సైదా నాయక్ సిఐ శివలింగం ఎస్సై కాశీనాథ్ ఉన్నారు





## గ్రామ సంఘాల పదాధికారులకు ఆర్థిక అంశాలపై శిక్షణ

ఎల్లారెడ్డి జనవరి 21 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని ఆయా గ్రామ సంఘాల పదాధికారులకు సంస్థ గత నిర్మాణం, ఆర్థిక అంశాలు, మహిళా సంఘాల వివో కట్టుబాట్లు, విధులు, బాధ్యతల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఐకెపి ఏపీఎం రామ్ నారాయణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధుల సమీకరణ, వినియోగం, సిఐఎఫ్ యాజమాన్యం, ఆర్థిక వ్యవహారాల నియంత్రణ, ఆదాయం పెంచే మార్గాలపై సీనియర్ సెర్ఫ్ సి ఆర్ పి లు శోభారాణి, నాగశ్రీ శిక్షణ ఇచ్చారాన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె పలు అంశాలపై మాట్లాడుతూ వారికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సంఘాల అధ్యక్షులు, మండల సమాఖ్య అకౌంటెంట్ మహేష్, క్లస్టర్ సీసీలు పాల్గొన్నారు.

## భిక్కనూరులో సీఎం కప్ క్రీడా పోటీల ప్రారంభం

ఎల్లారెడ్డి జనవరి 21 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీల్లో బుధవారం సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభమైనట్లు ఎంపీడీవో తహేరా బేగం తెలిపారు. దీంతో ఆయా గ్రామాల్లో, గిరిజన తండాలలో క్రీడా పోటీల హడావుడి నెలకొంది. ఇందులో భాగంగా కబడ్డీ, వాలీబాల్ పోటీలను



నిర్వహించినట్లు ఆమె తెలిపారు. మండలంలోని బిక్కనూరు గ్రామంలో నిర్వహించిన భిక్కనూర్, శివాపూర్, మీసాన్ పల్లి, సోమర్యాగడి తండా గ్రామ పంచాయతీల క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో ఎంపీఓ ప్రకాష్ తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రెండు రోజుల పాటు సీఎం కప్ క్రీడా పోటీలు జరగనున్నట్లు ఆమె తెలిపారు. గురువారం గ్రామ స్థాయిలో నిర్వహించిన పోటీల ఫలితాలు వెల్లడించడం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి మండల స్థాయిలో ఆడించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో ఈ నెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు చాకలి సాయిలు, పల్లె నాగరాజు, ఉప సర్పంచ్ మ్యాతరి ఆంధ్రయ్య, వడ్డే నర్సింలు, పంచాయతీ కార్యదర్శులు స్వప్న, క్రీడాకారులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

కబడ్డీ, వాలీబాల్ పోటీల విజేతలు వీరే...

భిక్కనూర్ గ్రామ పంచాయతీ లో నిర్వహించిన కబడ్డీ పోటీలలో మొదటి స్థానం లో భిక్కనూర్ జట్టు నిలువగా, రెండో స్థానంలో సోమర్యాగడి తాండ జట్టు నిలిచింది. అలాగే వాలీబాల్ పోటీలలో మొదటి స్థానంలో శివాపూర్ నిలవగా, రెండో స్థానం లో భిక్కనూర్ జట్టు నిలిచింది.




## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి: సిఐటియు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) తెలంగాణ మున్సిపల్ ఉ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిజాంపేట్ సర్కిల్ మేనేజర్ రమేష్ కి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా తెలంగాణ మున్సిపల్ ఉ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ముఖ్యంగా కార్మికులకు ప్రమాదమైన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. నిజాంపేట్ సర్కిల్ లో పనిచేస్తున్న పారిశుభ్రత కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని జిహెచచవతీతీచంసి, మున్సిపల్ కార్మికులకు కనీస ఉద్యోగ భద్రత, మరియు పని ప్రదేశాల్లో భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో కార్మికులు, శ్రామికులు ఉ ద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్లో పనిచేస్తున్న ఉ ద్యోగులను కార్మికులను అందర్నీ నూతనంగా ఏర్పడిన జిహెచచవతీతీచంసి కార్మికులుగా ఉద్యోగులుగా పరిగణించాలని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయొద్దని తెలిపారు. జిహెచచవతీతీచంసి నిబంధనల ప్రకారం ఉ ద్యోగులకు కార్మికులకు జీతభత్యాలు చెల్లించాలన్నారు. కార్మికులకు పనిముట్లు, సబ్బులు, నూనెలు సకాలంలో ఇవ్వగలరని కోరారు, మెయిన్ రోడ్లపైన శుభ్రత చేసే కార్మికులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు, ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని రాబోయే రోజుల్లో నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులందరూ ఐక్యంగా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఉన్నికృష్ణ, సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి పెంటయ్య, నాయకులు , చెన్నయ్య, నాగలక్ష్మి, లక్ష్మి, నరసింహ, మద్దిలేటి, నరసింహ, నర్సింగ్ రావు, లక్ష్మి, బాలస్వామి, నాగ శేషు, కవిత, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి: ఆర్ లక్ష్మి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కుత్బుల్లాపూర్ మండలంలో సంజయ్ గాంధీ నగర్ లో హైదరాబాద్ జిల్లా నాయకురాలు ఆర్.లక్ష్మి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 25 నుండి 28 వరకు అఖిల భారత మహాసభలు మన హైదరాబాదు నగరంలో జరుగుతున్నాయని తెలిపారు. ఈసందర్భంగా 25న భారీ బహిరంగ సభ ఉంటుందని ఈ బహిరంగ సభలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా ఈ మహాసభలకు దేశ నలుమూలల నుండి అనేకమంది మహిళా ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఈమహాసభ దేశంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల మీద చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను నిర్ణయించుకుంటామని తెలిపారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని అనేక ప్రాంతాల్లో మహిళలపై అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని చెప్పారు. వీటిని నివారించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జాతీయ సంఘమైన (ఐద్వా) మహిళల సమాన హక్కులు, విద్య, బాల్య వివాహాలు నిషేధం, ఆస్తి హక్కు చట్టం, వరకట్న వేధింపుల నిరోధక చట్టం, గృహింస నిరోధక చట్టం పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పోరాటాలు నిర్వహించి సాధించుకోవడం జరిగిందన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని కల్తీకల్లుని తయారు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని పోరాటాలు చేశామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని కోరారు. ప్రభుత్వాలు మహిళలను విద్యా ఉద్యోగ రంగాల్లో రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వాలు సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో పద్మ, గిరిజ, లక్ష్మి, లత, జ్యోతి, సంగీత, మౌనిక, రాధా, లక్ష్మి, గీత, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘానికి రూ. 5 లక్షల నిధుల మంజూరు...

ఎల్లారెడ్డి జనవరి 21 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని పద్మశాలి సంఘ అభివృద్ధి కోసం 5 లక్షల రూపాయల నిధుల మంజూరు ఉత్తర్వులను



బుధవారం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు సంఘ పట్టణ అధ్యక్షుడు విద్యా రవికుమార్ కు అందజేశారు. భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలను పురస్కరించు కొని ఎమ్మెల్యే మదన్మోహన్రావు పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం నిధులను కేటాయించడం పట్ల ఆ సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమ సంఘానికి 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేను పద్మశాలి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ పట్టణ, మండల కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మార్కండేయ జయంతి వేడుకలు...

ఎల్లారెడ్డి జనవరి 21 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని మార్కండేయ ఆలయంలో బుధవారం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ



జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయం వద్ద గణపతి పూజ, మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు, హోమం, పూర్ణాహుతి కార్యక్రమం చేపట్టారు. అనంతరం పద్మశాలి భవనం నుంచి మార్కండేయ స్వామి చిత్రపటంతో పట్టణ కేంద్రంలోని డైలీ మార్కెట్, గాంధీచౌక్, శివాలయం మీదుగా భారీ శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రలో మహిళలు ఏకరూప దుస్తులు ధరించి కోలాటం ఆడుతూ భక్తి గీతాలు ఆలపించారు. మార్కండేయ ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు విద్య రవికుమార్, సంఘం నాయకులు సోమయ్య, శ్యాంసుందర్, ఆంజనేయులు, శేఖర్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ నియోజకవర్గం లో పర్యటించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)జనవరి 21:

మేండోరా మండలం సావెల్ గ్రామంలో గ్రామం నుండి తడపాకల్ రోడ్డు వరకు 2.14 కోట్ల సిఆర్ర్ నిధులతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

భీంగల్ మున్సిపాలిటీలో

11.5 కోట్లు TUFIDC



25 కోట్లు AMRUTH 2.0

15 కోట్లు నగర అభివృద్ధి

పనులకు శంకుస్థాపనలు చేశారు .అలాగే భీంగల్ మండలంలోని మెండోరా నుండి నర్సాపూర్ గ్రామం వరకు 1.85 కోట్ల సిఆరచవతీతీచర్ నిధులతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. భీంగల్ లొ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా అభ్యున్నతి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో వచ్చిన ప్రయాణాన్ని కల్పించి, పేదవాడికి ఇద్దరమ్మా ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల సహాయం చేసి ఆత్మ గౌరవంతో బతికేలా చేశారని అన్నారు.

మహిళలంతా మహిళా సంఘాలను తిరిగి ఏర్పాటు చేసుకోవాలని. మహిళా సంఘాల్లోని సభ్యులకు పది లక్షల బీమా మరియు రెండు లక్షల ప్రమాద బీమని ప్రభుత్వం కల్పిస్తుందని, జీరో వడ్డీతో రుణాలను అందిస్తుందని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటి వద్దే సైబరాబాద్ పోలీసుల ఎఫ్ఐఆర్..

### -సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్, ఐపీఎస్ అభినందన

### -ప్రత్యేక కేసుల్లో ఇంటి వద్దే ఎఫ్ఐఆర్..

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) దుండిగల్ ఇన్ స్పెక్టర్ పి.సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం (21.01.2026) ఉదయం 10 గంటలకు దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాగిళ్ళపూర్, గ్రీన్ వుడ్స్ విల్లాలో నిన్న రాత్రి దొంగతనం జరిగిందని ఫిర్యాదుదారుడు తుమ్మలపల్లి నాగేందర్, కృష్ణ చైతన్య పోలీసులకు సమాచారం అందించారు.

తమ కుటుంబసమేతంగా సంక్రాంతి పండుగకి విజయవాడ వెళ్లి తిరిగి నిన్న రాత్రి 20వ తేదీ రాత్రి ఇంటికి వచ్చి చూడగా తన ఇంటి వెనుక డోర్ పగులగొట్టి ఉంది. బీరువా లాకరు తెరిచి ఉంది. బీరువాలో చెక్, రెండు కేజీల వెండి, 10గ్రాముల బంగారం, రూ. 5 వేల నగదు చోరీ జరిగిందని గుర్తించి డయల్ 100లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న వెంటనే దుండిగల్ డీఐ ఎం.బాల్ రెడ్డి, సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని ఫిర్యాదుదారుని ఇంటి వద్దే ఫిర్యాదు స్వీకరించి, Cr.no 56/2026 U/S 331(4)305 బీఎనచవతీతీచన్ కింద కేసు నమోదు చేసి ఎఫచవతీతీచఆర్ కాపీని ఫిర్యాదీదారుడుకి ఎఫ్ఐఆర్.. రామ్మోహన్ అందజేశారు. తాను సొత్తు పోయిందన్న బాధలో ఉ న్నప్పటికీ పోలీసులు సకాలంలో స్పందించి ఇంటి వద్దే ఎఫచవతీతీచఆర్ నమోదు చేయడం పట్ల ఫిర్యాదుదారుడు హర్షం వ్యక్తం చేశారు.

సీపీ అభినందన..

దుండిగల్ ఇన్ స్పెక్టర్ పి. సతీష్, సిబ్బందిని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., అభినందించారు.

ఏదైనా నేరం జరిగిన వెంటనే బాధితులు ఫోన్ ద్వారా లేదా మౌఖికంగా సమాచారం అందిస్తే, సంబంధిత పోలీస్ అధికారి బాధితుడి నివాసానికి, సంఘటన స్థలానికి లేదా బాధితుడు చికిత్స పొందుతున్న ఆసుపత్రికి చేరుకుని ఫిర్యాదు స్వీకరిస్తారు. అనంతరం ఎఫ్ఐఆర్.. నమోదు చేసి, దాని ప్రతిని బాధితులకు వారి ఇంటి వద్దే అందజేస్తారన్నారు.

వివిధ కేసుల్లో బాధితులైన మహిళలు, చిన్నారులు ఇకపై పోలీస్ స్టేషన్ కు వెళ్లకుండానే, వారి ఇంటి వద్దే ఎఫచవతీతీచఆర్ నమోదు చేసే విధానాన్ని పోలీస్ శాఖ అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, శారీరక దాడులు, ఆస్తి వివాదాలు, పోక్సో చట్టం, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాల నిషేధ చట్టం, దొంగతనం, చైన్ స్నాచింగ్, దోపిడీ, రాబరీ, డకాయిటీ, ర్యాగింగ్ నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసుల్లో ఈ విధానం అమలులో ఉంటుందన్నారు.

సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో ఈ కొత్త స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ అమల్లో ఉంటుందన్నారు. బాధితుల గౌరవం, హక్కులను కాపాడుతూ వృత్తి పరమైన సేవలు అందించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈకొత్త విధానం బాధితులకు అదనపు మానసిక ఒత్తిడి, భయం, శ్రమా తప్పించడానికి రూపొందించబడిందన్నారు. బాధితులు లేదా వారి తరపున ఎవరైనా 100 లేదా 112 అత్యవసర నంబర్?కు ఫోన్ చేసి



సమాచారం ఇస్తే సరిపోతుంది. వెంటనే సంబంధిత పోలీసులు (లేదా జీరో ఎఫ్ఐఆర్ సందర్భంలో ఏ పోలీసు అధికారి అయినా) బాధితుల వద్దకు చేరుకుని ఫిర్యాదు రాసుకుంటారు. సెక్షన్ 180 మరియు 183 ప్రకారం బాధితుల వాంగ్మూలాలు (స్టేట్మెంట్లు) అక్కడే నమోదు చేస్తారు.

అదే సమయంలో క్రైమ్ సీన్ను సురక్షితం చేసి, ఆధారాలు సేకరిస్తారు. ఎఫ్ఐఆర్ నమోదైన వెంటనే దాని కాపీని బాధితులకు లేదా ఫిర్యాదుదారుకు అక్కడే అందజేస్తారు.

# పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలి

## - ప్రజాకలం దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**హైదరాబాద్, జనవరి 23 (ప్రజాకలం ప్రతినిధి):** పత్రికలు ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని మాజీ ఎంపీ హనుమంత రావు అన్నారు. బుధవారం డిడి కాలనీలోని తన గృహంలో లో ప్రజాకలం దిన పత్రిక – 2025 క్యాలెండర్ను పత్రిక సంపాదకులు కలకొండ రామకృష్ణతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీ హనుమంత రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలు ప్రతిబింబించే విధంగా వార్తా కథనాల ఉండాలని సూచించారు. ప్రజా సమస్యలకు, ప్రజలు కష్టాలు, సాధక బాధల కథనాల ప్రచురితం ద్వారా ప్రభుత్వాలు స్పందించి ఆయా సమస్యలకు పరిష్కారం చూపే విధంగా ఉండాలన్నారు. ప్రజాకలం దిన పత్రిక ప్రజా సమస్యలకు... ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యకలాపాలు ప్రజలకు చేరే విధంగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు సుంచు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భార్యాభర్తల మధ్య హింస ఏ సంస్కృతి?



## - భార్యాభర్తల మధ్య హత్యలు ఆందోళనకరం

## - పిల్లల భవిష్యత్తుపై మాజీ ఎంపీ హనుమంత రావు ఆందోళన

**హైదరాబాద్, జనవరి 21 (ప్రజాకలం ప్రతినిధి) :** భార్యాభర్తలు పరస్పరం ఒకరినొకరు హత్య చేసుకునే ఘటనలు పెరుగుతుండటంపై మాజీ ఎంపీ హనుమంత రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు సమాజానికి అత్యంత ప్రమాదకర సంకేతమని వ్యాఖ్యానించారు. ఆలుమగల బంధం జీవితాంతం కలిసి నడవాల్సినదని, కానీ నేటి సమాజంలో హింసాత్మక పరిణామాలు చోటుచేసుకోవడం బాధాకరమని అన్నారు.

భార్య, భర్తలు చంపుకుంటే మరి ఆ కుటుంబాల్లోని పిల్లల పరిస్థితి ఏమవుతుందన్న ప్రశ్నను ఆయన సంధించారు. “ఇది ఏ రకమైన సంస్కృతి ఇలాంటి మార్పు ఎందుకు వస్తుందో అర్థం కావడం లేదు” అంటూ తన ఆవేదనను వెలిబుచ్చారు.

సమాజంలో ఇంత తీవ్రమైన మార్పులు రావడానికి గల కారణాలపై మేధావులు, ఆలోచనావేత్తలు లోతుగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మహిళల్లో ఇలాంటి మార్పులు ఎందుకు వస్తున్నాయనే అంశంపై సమగ్ర చర్చ జరగాలన్నారు.

మహిళా సంఘాలు, న్యాయవ్యవస్థ ప్రతినిధులు ముందు కొచ్చి అవగాహన సదస్సులు, సెమినార్లు నిర్వహించాలని సూచించారు. ఇలాంటి సంస్కృతి కొనసాగితే దేశ భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారుతుందన్న ఆందోళన వ్యక్తం చేశారు.

ఒక సీనియర్ సిటిజన్‌గా ఇది తన వ్యక్తిగత ఆవేదన మాత్రమే కాదని, సమాజం మొత్తం ఆలోచించాల్సిన అంశమని హనుమంత రావు స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యలు పరిష్కార దిశగా వార్తలు అందిస్తున్న ప్రజాకలం :మండవ శ్రీనివాస్

## ప్రజాకలం క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ప్రజా సమస్యలు పరిష్కార దిశగా వార్తలు అందిస్తున్న ప్రజాకలం దినపత్రిక మరింత వృద్ధి చెందాలని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ కస్పాండెంట్ మండవ శ్రీనివాస్ పేర్కొన్నారు.

బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ లో ప్రజాకలం దినపత్రిక క్యాలెండర్ ను ప్రజా కలం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి గడ్డమీద అశోక్ తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి పోటి ప్రపంచంలో తనకంటూ ప్రత్యేకతను చాటుతూ ప్రజల గొంతుకగా పనిచేస్తున్న ప్రజాకలం సిబ్బందికి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందుతున్న ప్రజాకలం: కోలా వెంకటేష్




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ప్రజల మన్ననలు పొందుతున్న ప్రజాకలం తెలుగు దినపత్రిక అని నార్త్ సిటీ హై స్కూల్ ప్రిన్సిపల్ కోలా వెంకటేష్ అన్నారు. బుధవారం గాజులరామారం సర్కిల్ పరిధి సూరారం డివిజన్ మస్తాన బిల్డర్ లోని నార్త్ సిటీ స్కూల్ యందు ప్రజాకలం క్యాలెండర్ ప్రజాకలం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి గడ్డమీది అశోక్ తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కారించే దిశగా కథనాలు అందిస్తున్న ప్రజాకలం దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మీడియా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పోటి ప్రపంచంలో తనకంటూ ప్రత్యేకతను చాటుతూ ప్రజల గొంతుకగా వాణి వినిపిస్తున్న ప్రజాకలం సిబ్బందికి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఎప్పటికప్పుడు కొత్తదనంతో వార్తల అందిస్తున్న పత్రిక ఎప్పుడు ప్రజల మనసుల్లో ఉంటుందన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ప్రజాకలం దినపత్రిక ప్రజలందరూ ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో నార్త్ సిటీ హై స్కూల్ డైరెక్టర్ కోలా యోగేష్, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పత్రికలు కీలక పాత్ర

## ప్రజా కలం పత్రిక క్యాలెండరు ను ఆవిష్కరించిన మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్రోళ్ల చంద్రయ్య



**మహేశ్వరం, జనవరి 21, (ప్రజా కలం)** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్రోళ్ల చంద్రయ్య అన్నారు. బుధవారం నాడు ప్రజా కలం నూతన క్యాలెండర్ ను మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్రోళ్ల చంద్రయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తున్నాయని ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజా కలం పత్రిక కీలక పాత్ర పోషిస్తుందని చంద్రయ్య అన్నారు. వాస్తవాలను తెలుసుకొని ప్రజలకు తెలియజేస్తూ ప్రభుత్ ప్రభుత్వానికి సమాచారం చేరవేస్తూ భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా పత్రికలు పనిచేయాలని చంద్రయ్య సూచించారు. ప్రపంచంలో కానీ దేశంలో కానీ ఎక్కడ ఎప్పుడు ఏం జరిగినా తెలవడానికి పత్రికలే కారణమని పత్రికలు తమ విలువలను కాపాడుతూ ప్రజా సమస్యలను పరిష్కారం దశ గా పని చేయా ల్సిన అవసరం ఉందని చంద్రయ్య అన్నారు. పత్రికలు పారదర్శకంగా పని చేయాలని ప్రజలకు ప్రభుత్వానికి సమాచారం అందించడం తో పాటు అందరికీ ఆదర్శంగా ప్రజా కలం పత్రిక నిలవాలని చంద్రయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ప్రజా కలం పత్రిక రిపోర్టర్ తడక నరసింహ, అక్షర విజేత రిపోర్టర్ చంద్రశేఖర్, విశ్వంభర రిపోర్టర్ నాగేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ లో ఆధునిక రోబోటిక్

## -అసిస్టెడ్ ఆర్థోపెడిక్ సర్జరీ


## - వైద్యులను రోబోలు రీప్లేస్ చేయలేవు-సీపీ వీసీ సజ్జనార్



సికింద్రాబాద్ :జనవరి 21 :ప్రజాకలం ప్రతినిధి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వైద్య సేవలు అందించినంత మాత్రాన డాక్టర్లను రీప్లేస్ చేసే స్థాయికి రోబోలు ఎదగమని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ బిసి సర్జనార్ తెలిపారు. సికింద్రాబాద్ మెడికవర్ హాస్పిటల్ లో నూతనంగా అందుబాటులోకి వచ్చిన స్ట్రైకర్ సంస్థకు చెందిన మాకో (MAKO) రోబోటిక్ సిస్టమ్ ఆయన ప్రారంభించారు. కేవలం కీళ్ల మార్పుడే కాకుండా,జాయిన్, హిప్ సర్జరీ సులువుగా వైద్య సేవలు అందిస్తుందన్నారు. రోగికి నొప్పి తక్కువగా ఉంటూ ఆపరేషన్ చేసిన రోజునే నడవవచ్చని తెలిపారు. ఆపరేషన్ చేసిన రోజుల్లోనే డిశ్చార్జ్ కావడం, 90 డిగ్రీల వంగడానికి అవకాశం ఉందన్నారు. సికింద్రాబాద్, మెడికవర్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ చికిత్స రంగంలో మరో అడుగు వేసింది. ఆధునిక రోబోటిక్–అసిస్టెడ్ ఆర్థోపెడిక్ సర్జరీ సౌకర్యాన్ని అందుబాటు లోకి తీసుకువచ్చినట్లు సంస్థ యాజమాన్యం తెలిపారు. ఖచ్చితత్వం ఆధారిత, రోగి కేంద్రిత సంయుక్త మార్పిడి (జాయింట్ రీప్లేస్‌మెంట్) చికిత్సలను సులువుగా చేయొచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కృష్ణ,సీనియర్ కన్సల్టెంట్, హెచ్‌ఓడీ, చీఫ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డా. ఉదయ్ కృష్ణ మైనేని,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీహరి కృష్ణ, హాస్పిటల్ ఉన్నతాధి కారులు,సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సతీష్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మహేష్ డెగ్లూర్కర్ తదితరులు పాల్గొన్నారు.






Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.NO.2-24/98/B L N COLONY ,IDA UPPAL MEDCHAL-MALKAJGIRI, HYDERABAD, TELANGANA - 500013. , Published from H.NO.10-1-7, BADA BAZAR, BESIDE POTHALINGAIAH TEMPLE, AZAM ROAD, NIZAMABAD, TELANGANA - 503001. Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com